జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 4 సంచిక 178 | హైదరాబాద్, ఏప్రిల్ 17 శనివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00



మాస్టర్ కీ TV
(అంబేద్కర్ TV) ఛానల్
బహుజన భావజాలంతో
అప్రతిహతంగా బహుజన మేధావులను సైతం అబ్బుర పరుస్తూ
తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో దూసుకుపోతున్న
MASTER KEY (AMBEDKAR TV) CHANNEL కు
మార్కెటింగ్ మేనేజర్ కావలెను
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లల్లో సంప్రదించగలరు:
6300015804, 8886911944


# కాకర్ల సుబ్బారావు మృతిపట్ల కేసీఆర్ సంతాపం



హైదరాబాద్, ఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి: నిమ్స్ మాజీ డైరక్టర్, ప్రముఖ వైద్యుడు పద్మశ్రీ డాక్టర్ కాకర్ల సుబ్బారావు మరణం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంతాపం వ్యక్తం చేశారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వైద్య రంగానికి కాకర్ల చేసిన సేవలను సీఎం స్మరించుకున్నారు. నిమ్స్ డైరక్టర్ గా ఆయన చేసిన కృషి గొప్పదన్నారు. కాకర్ల కుటుంబ సభ్యులకు సీఎం కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కాకర్ల సుబ్బారావు.. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం తుదిశ్వాస విడిచిన విషయం విదితమే. అనారోగ్యంతో బాధపడుతున్న కాకర్ల సుబ్బారావు నెల రోజుల క్రితం కిమ్స్ ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. సుబ్బారావు మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.సుబ్బారావు 1925లో కృష్ణా జిల్లా పెదముత్తేవిలో వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. పాఠశాల విద్యాభ్యాసం చల్లపల్లిలో, కళాశాల విద్యాభ్యాసం మచిలీపట్నం హిందూ కళాశాలలో సాగింది. విశాఖ ఆంధ్ర వైద్య కళాశాల నుంచి డాక్టర్ పట్టా పొందారు. 1951లో హౌస్ సర్జన్ చేసిన తర్వాత వైద్యంలో ఉన్నత విద్య కోసం ప్రత్యేక పారితోషికంతో అమెరికా వెళ్లారు. అమెరికా రేడియాలజీ బోర్డు పరీక్షల్లో 1955లో ఉత్తీర్ణులయ్యారు. న్యూయార్క్, బాల్టిమోర్ నగరాల్లోని ఆసుపత్రుల్లో 1954 నుంచి 56 వరకు పనిచేశారు. 1956లో స్వదేశానికి తిరిగి వచ్చి హైదరాబాద్‌లోని ఉస్మానియా వైద్య కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరారు. ఆ తర్వాత ఉస్మానియా కళాశాలలోనే ప్రధాన రేడియాలజిస్టుగా పదోన్నతి పొందారు. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి డైరెక్టర్‌గా సేవలందించారు. కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా నిమ్స్‌ను తీర్చిదిద్దారు కాకర్ల. 2000 సంవత్సరంలో ఆయన పద్మ శ్రీ అవార్డు అందుకున్నారు.

# హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మేయర్



హైదరాబాద్,ఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా వ్యాప్తి దృష్ట్యా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మేయర్ విజయలక్ష్మి సూచించారు. నిమ్స్‌లో కొవిడ్ టీకా రెండో డోసును జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి తీసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. 45 ఏండ్లు దాటిన వారందరూ కరోనా టీకా తీసుకోవాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ ఉద్యోగులు తప్పకుండా టీకా వేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# నేటి నుంచి పూర్తిస్థాయి కొవిడ్ దవాఖానగా గాంధీ




హైదరాబాద్,ఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి: సికింద్రాబాద్‌లోని గాంధీ దవాఖానను నేటి నుంచి పూర్తిస్థాయి కొవిడ్ దవాఖానగా మారుస్తూ వైద్య ఆరోగ్యశాఖ శుక్రవారం ఆదేశాలు జారీ చేసింది.దీంతో శనివారం నుంచి దవాఖానలో ఓపీ సేవలను నిలిచిపోనున్నాయి. అత్యవసర సేవలను సైతం నిలిపి వేసి కేవలం కొవిడ్ బాధితులకు మాత్రమే వైద్యులు చికిత్స అందించనున్నారు. ఇప్పటికే దవాఖానలో 450కి పైగా రోగులు ఉన్నారు. నిన్న ఒక్కరోజే 150మంది చికిత్స నిమిత్తం చేరారు. గాంధీ దవాఖానకు కొవిడ్ రోగుల తాకిడి క్రమంగా పెరుగుతున్నది.దీంతో బాధితులకు మెరుగైన చికిత్స అందించేందుకు ఇతర డిపార్టుమెంట్లను వైద్యులు ఖాళీ చేయిస్తున్నారు.

# కష్టంలో తోడున్నప్పుడే మానవజన్మకు సార్థకత:కేటీఆర్



హైదరాబాద్,ఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి: సాటి మనిషి కష్టం, సాటి మనిషి బాధ అర్థం చేసుకుని వారి కష్టంలో తోడున్నప్పుడే మానవ జన్మకు సార్థకత ఉంటుందని దివ్యాంగులను ఉద్దేశించి మంత్రి కేటీఆర్ అన్నారు. ఈ మాట సీఎం కేసీఆర్ తమకు ఎప్పుడూ చెప్తుంటారు. పేదరికంలో ఉండే పేదలు కానీ, ఇతర శారీరకమైన ఇబ్బందులు ఉండే దివ్యాంగులకు బాసటగా, ఆసరాగా నిలబడాలన్నదే టీఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని కేటీఆర్ ఉద్ఘాటించారు. మీ ముఖాల్లో చిరునవ్వును చూసినప్పుడే తమకు సంతోషంగా ఉంటుందన్నారు.అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని ఎల్బీ స్టేడియంలో నిర్వహించారు. వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డితో పాటు వికలాంగులశాఖ డైరెక్టర్ శైలజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. దివ్యాంగుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఏ రాష్ట్రంలో చేయని విధంగా.. రూ. 24 కోట్ల 38 లక్షలతో 16,600 మంది దివ్యాంగులకు ఉచితంగా సహాయ పరికరాలు పంపిణీ చేయడం సంతోషాన్నిస్తుందన్నారు. నాలుగైదు నెలల కిందట దివ్యాంగుల సమస్యల పట్ల సమావేశం నిర్వహించి కొత్త ఆవిష్కరణలు రూపొందించాలని చాలెంజ్ చేయడం జరిగింది. అందులోని ఆవిష్కరణలను కొన్నింటిని ఇవాళ దివ్యాంగులకు అందిస్తున్నామని తెలిపారు.ప్రీ మెట్రిక్, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను అందజేస్తున్నామని చెప్పారు. నైపుణ్యా శిక్షణా కేంద్రాలను దివ్యాంగుల కోసం నిర్వహిస్తున్నామని తెలిపారు. గతంలో దివ్యాంగులకు పెన్షన్ల కింద రూ. 500 ఇస్తే.. టీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 3016 ఇస్తున్నామని పేర్కొన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్లలో కూడా 5 శాతం ఇండ్లను దివ్యాంగులకు కేటాయిస్తున్నామని తెలిపారు. ఈ నిబంధన అన్ని జిల్లాల్లో (మిగతా 2లో...)

# కొవిడ్-19 వ్యాప్తిపై డబ్ల్యూహెచ్ఓ ఆందోళన




న్యూఢిల్లీ,ఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచవ్యాప్తంగా కొవిడ్-19 కేసుల పెరుగుదల పట్ల ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) ఆందోళన వ్యక్తం చేసింది. వైరస్ మరింత ప్రబలకుండా ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తక్షణమే అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయా దేశాలను కోరింది. అన్ లాక్ ప్రక్రియ కొనసాగుతున్న తరుణంలో కొద్దివారాలుగా కరోనా వైరస్ కేసులు విపరీతంగా పెరుగుతుండటం ఆందోళన రేకెత్తిస్తోందని, మహమ్మారి కట్టడికి మౌలిక చర్యలపై తిరిగి మనం కేంద్రీకరించాల్సి ఉందని డబ్ల్యూహెచ్ఓ దక్షిణాసియా ప్రాంతీయ డైరెక్టర్ డాక్టర్ పూనం ఖేత్రపాల్ సింగ్ పేర్కొన్నారు.ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతున్న క్రమంలో పలు దేశాలు నూతన వేరియంట్ల వ్యాప్తి ప్రబలుతోందని వెల్లడించాయి. ఎలాంటి వేరియంట్స్ వెలుగుచూసినా కరోనా కట్టడికి మార్గదర్శకాలను విధిగా పాటించాలని డాక్టర్ సింగ్ స్పష్టం చేశారు. వైరస్ కేసులను గుర్తించడం, పరీక్షలు ముమ్మరం చేసి రోగులను క్వారంటైన్ పాటించేలా చేయడం చేపట్టాలని అన్నారు. వ్యాక్సినేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆమె పేర్కొన్నారు.



## ఎల్వోసీ సైనికులకు సిగ్, గలిల్, పికా గన్స్..

శ్రీనగర్,ఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి: భారతీయ సైనికులకు కొత్త ఆయుధాలు వచ్చాయి. నియంత్రణ రేఖ వద్ద విధులు నిర్వర్తిస్తున్న సైనికులకు అత్యాధునిక రైఫిళ్లను అందించారు. సిగ్ సావర్ అజాల్ట్ రైఫిళ్లతో పాటు గలిల్ స్నైపర్ రైఫిళ్లను కూడా అక్కడ విధుల్లో ఉన్న సైనికులకు ఇచ్చారు. చొరబాటుదారులను అడ్డుకునేందుకు ఈ ఆయుధాలు ఉపయోగపడనున్నాయి. నియంత్రణ రేఖ వెంట జరుగుతున్న ఉగ్రవాద కార్యకలాపాలను కూడా నియంత్రించేందుకు ఈ ఆధునిక ఆయుధాలు ఉపకరిస్తాయి. ఆధునిక ఆయుధాలు అత్యంత ప్రాణాంతకమైనవని ఇండియన్ ఆర్మీ అధికారులు చెప్పారు. పికా మెషీన్ గన్లు కూడా సైనిక సామర్థ్యాన్ని పెంచినట్లు అధికారులు వెల్లడించారు.

# గాలి ద్వారా కరోనా..
# బలమైన ఆధారాలు ఉన్నాయన్న లాన్సెట్



న్యూఢిల్లీ,ఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా వైరస్ గాలి ద్వారానే వ్యాపిస్తోందనడానికి బలమైన ఆధారాలు ఉన్నట్లు తాజాగా మెడికల్ జర్నల్ లాన్సెట్ వెల్లడించింది. మొదటి నుంచీ దీనిని గాలి ద్వారా వ్యాపించే వైరస్‌గా చూడకపోవడం, అందుకు తగిన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఎక్కువ మంది ఈ వైరస్ బారిన పడినట్లు స్పష్టం చేసింది. అమెరికా, బ్రిటన్, కెనడాలకు చెందిన ఆరుగురు నిపుణులు ఈ అధ్యయనం నిర్వహించి వచ్చిన ఫలితాలను లాన్సెట్‌లో ప్రచురించారు. ఇందులో యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో బౌల్డర్ ప్రొఫెసర్ లూయిస్ జిమెనెజ్ కూడా ఒకరు.గాలి ద్వారానే కరోనా వైరస్ వ్యాప్తి చెందుతోందనడానికి బలమైన ఆధారాలు ఉన్నట్లు ఆయన చెప్పారు. అంతేకాదు ఇన్నాళ్లూ పెద్ద పెద్ద తుంపర్ల ద్వారా కరోనా వ్యాపిస్తుందనడానికి దాదాపుగా ఎలాంటి ఆధారాలు లేనట్లు జిమెనెజ్ చెప్పడం గమనార్హం. ఇప్పటికైనా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ వైరస్ శాస్త్రీయ ఆధారాలను గుర్తించి, దీనిని గాలి ద్వారా వ్యాపించేదిగా ప్రకటించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఆరుగురు నిపుణుల ప్రకారం సూపర్ స్ప్రెడర్ ఈవెంట్లలో వచ్చే భారీ సంఖ్యలో కేసులు కేవలం సన్నిహితంగా ఉండటం, తాకడం, వైరస్ బాధితులు తాకిన ఉపరితలాలను తాకడం వంటి వాటి వల్ల మాత్రమే రావు. పైగా అధ్యయనంలో తేలిన విషయం ఏంటంటే.. ఇన్ఫెక్షన్ సంక్రమణ రేటు బయటి కంటే నాలుగు గోడల మధ్యే ఎక్కువ. ఒకవేళ లోపల వెంటిలేషన్ బాగా ఉంటే సంక్రమణను అడ్డుకోవచ్చనీ తేలింది.అంతేకాదు వైరస్ నిశ్శబ్ద సంక్రమణం (లక్షణాలు లేకుండా, తుమ్మడం, దగ్గడంలాంటి చేయకుండా) 40 శాతం ఉన్నట్లు కూడా వీళ్లు తేల్చారు. అసలు ప్రపంచంలో ఇన్ని కేసులు రావడానికి ప్రధాన కారణం ఈ నిశ్శబ్ద సంక్రమణమే అన్నది ఈ నిపుణుల వాదన. ఇక హోటళ్లలో వేర్వేరు రూమ్‌లలో ఉంటూ, ఒకరికొకరు ఎదురు పడిన సందర్భాలు లేకపోయినా వైరస్ సోకిన సందర్భాలు కూడా ఉన్నట్లు వీళ్ల అధ్యయనంలో తేలింది.ఈ వైరస్ గాలి ద్వారానే ఎక్కువగా వ్యాపిస్తోందని డబ్ల్యూహెచ్‌వో గుర్తించి ఆ దిశగా చర్యలు చేపట్టాలని వీళ్లు కోరుతున్నారు. వైరస్‌కు అడ్డుకట్ట వేయడానికి ఇళ్లలో వెంటిలేషన్ మెరుగ్గా ఉండటం, ఎయిర్ ఫిల్టరేషన్, ఎక్కువ మంది గుమిగూడకుండా ఉండటం, నాలుగు గోడల మధ్య ఎక్కువ సేపు గడిపే వాళ్లను గుర్తించడం, లోపల ఉన్న సమయాల్లో కచ్చితంగా మాస్కులు ధరించేలా చేయడం, మాస్క్ నాణ్యత ప్రమాణాలు వంటి వాటిపై దృష్టి సారించాలని వీళ్లు సూచిస్తున్నారు.


ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్‌మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-Ka-Pool, Hyderabad - 500 004
https://ambedkarrajaneethi.com E-mail : ambedkarrajaneethimovement@gmail.com

ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి

బహుజన మిత్రులారా !
జై భీమ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85% బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి.

అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటునారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు, ఫూలే పోరాట పటిమతో బాబాసాహెబ్ డా॥ అంబేడ్కర్‌గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించు కుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సఖ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగాహన కల్పించడానికి రండి కదలి రండి.

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేద వాడిని ఇంకా పేదవాడుగా.... గుడిసెలను ఇంకా పూరిగుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్య కులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన **బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.**
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో **మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.**
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. **కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.**
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా॥ బి.ఆర్. అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ **మీరెంతో మీకంత (మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్) అని ప్రతిపాదిస్తుంది.**

ఈ ప్రతిపాదలను అంగీకరించే ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) లో సభ్యులుగా చేరి సమాజంలోని అందరికి అవగాహన కల్పించి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలి రండి...

కమిటీల నిర్మాణం

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర, జోనల్, పార్లమెంట్, అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ఈ కమిటీలలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అ కమిటీలలో కనీసం ఏడు కులాలనుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది
బహుజన రాజ్యాధికారం తోనే - దేశాభివృద్ధి సాధ్యం.
ఇటువంటి విలువైన అంశాలు ఇంకా ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి.
ఫూలే-అంబేడ్కర్ రాజ్యాధికార సమితిలో భాగస్వాములుగా చేరేందుకు బహుజనులందరికీ ఆహ్వానం
జై భీమ్, జై ఫూలే, జై భారత్

# మొదలైన నామినేషన్ల స్వీకరణ

**నామినేషన్ వేసేవారు తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలు పాటించాలి – అడీషనల్ కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ ముజామ్మిల్ ఖాన్**

సిద్దిపేట(ప్రజాపాలన ప్రతినిధి) :సిద్దిపేట ప్రజలు మొత్తం ఎప్పుడెప్పుడా అని చూస్తున్న మున్సిపల్ ఎలక్షన్ ల నగారా మోగడంతో నామినేషన్ ల ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం 43 వార్డులకు గాను ఈసారి పెద్ద మొత్తంలో నామినేషన్ లు దాఖలయ్యే అవకాశం ఉందని రాజకీయ నిపుణులు విశ్లేషిస్తున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఎలెక్షన్ లో కోవిడ్ సమస్య బెంబేలెత్తిస్తున్నా ప్రజలు పట్టించుకోకుండా పాల్గొనడం గమనార్హం.

మొదలైన నామినేషన్ల... ముమ్మరంగా ఏర్పాట్లు.

అడిషనల్ కలెక్టర్ మరియు మునిసిపల్ కమీషనర్ ముజామిల్ ఖాన్ గారు పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పరచిన 14 కౌంటింగ్ హాల్ లను , హెల్ప్ డెస్క్ సెంటర్ లను పరిశీలించారు. కార్యాలయంలోకి వచ్చే ప్రతి ఒక్కరు కరోనా నిబంధనలు పాటిస్తూ మాస్కులు వాడాలని మరియు సామాజిక దూరం పాటించాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం లో జోనల్ ఆఫీసర్ లతో , టీమ్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముజామిల్ ఖాన్ మాట్లాడుతూమొత్తం 43 వార్డులు , 129 పోలింగ్ స్టేషన్ లు , 60 లొకేషన్ లు ఉన్నాయని , జోనల్ ఆఫీసర్ లు తమ రూట్ లు చెక్ చేసుకోవాలన్నారు. ముఖ్యంగా పోలింగ్ స్టేషన్ లలో విద్యుత్, నీటి సదుపాయాలు ఉన్నాయో లేదో చూసుకోవాలన్నారు. మరియు





(ఫ్లైయింగ్ స్క్వార్డ్ టీమ్) , (మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) , (సర్వే లెన్స్ టీమ్) వారు నిరంతరం వార్డులలో తిరుగుతూ అక్రమంగా డబ్బు , మద్యం రవాణా వంటివి అరికట్టాలని తెలిపారు. ఏ పార్టీకి కూడా అనుకూలంగా ఉండకుండా ఎన్నికలు పారదర్శకంగా జరపాలని ఆదేశించారు. అనుమతి లేకుండా ఎలాంటి పార్టీ అడ్వర్టైజ్ మెంట్ లు , ప్రచారాలు నిర్వహించరాదన్నారు. సిద్దిపేట కమీషనర్ జోయల్ డేవిస్ పురపాలక సంఘం కార్యాలయంలోని భద్రతను పరిశీలించారు. అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ నర్సయ్య గారు వారి వెంట ఉన్నారు.మొదటి రోజు అనగా 16-04-2021 రోజున 43 వార్డులకు గాను 12 మంది అభ్యర్థులు వివిధ పార్టీల తరపున నామినేషన్ లు దాఖలు చేశారు.

# కరోనాతో బ్లాక్ దందా..!

హైదరాబాద్, ఏప్రిల్ 16, : ప్రజారోగ్య వ్యవస్థలో ప్రయివేటు భాగస్వామ్యం పరిధిని మించి పోవడం దుష్పరిణామాలకు దారి తీస్తున్నది. ప్రాణాలను నిలబట్టే కీలకమైన ఔషధాలు సైతం మార్కెట్ నుంచి కనుమరుగవుతున్నాయి. కేవలం లాభాలే ప్రాతిపదికన ఔషధాలను ఉత్పత్తి చేయటం, నిలిపివేయటం వంటి మార్కెట్ జిమ్మిక్కులతో అకస్మాత్తుగా తలెత్తే అవసరాలను తీర్చలేకపోతున్నాయి. కరోనా సీరియస్ రోగులకు డాక్టర్ల పర్యవేక్షణలో ఇచ్చే రెమిడెసివిర్ ఇంజెక్షన్ కోసం రోగులు తీవ్ర ఒత్తిడితో బ్రోకర్లను ఆశ్రయిస్తున్నారు. వారేమో దాని అసలు ధర రూ.5400 (200 ఎంజీ లేదా 20 ఎంఎల్) కన్నా ఐదు నుంచి పది రెట్లు అధికంగా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. దీన్ని అదుపు చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం చోద్యం చూస్తున్నదనే విమర్శలు వస్తున్నాయి. ఈ ఏడాది జనవరిలో కరోనా కేసులు అమాంతం తగ్గిపోవటంతో ఇక పెద్దగా మందుల అవసరం ఉండకపోవచ్చని భావించారు. సహజంగా ప్రయివేటు ఔషధ ఉత్పత్తి సంస్థలు మార్కెట్లో ఉన్న డిమాండ్ మేరకు డాక్టర్ల పర్యవేక్షణలో ఇచ్చే రెమిడెసివిర్ ఇంజెక్షన్ కోసం రోగులు తీవ్ర ఒత్తిడితో బ్రోకర్లను ఆశ్రయిస్తున్నారు. వారేమో దాని అసలు ధర రూ.5400 (200 ఎంజీ లేదా 20 ఎంఎల్) కన్నా ఐదు నుంచి పది రెట్లు అధికంగా అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. దీన్ని అదుపు చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం చోద్యం చూస్తున్నదనే విమర్శలు వస్తున్నాయి. ఈ ఏడాది జనవరిలో కరోనా కేసులు అమాంతం తగ్గిపోవటంతో ఇక పెద్దగా మందుల అవసరం ఉండకపోవచ్చని భావించారు. సహజంగా ప్రయివేటు ఔషధ ఉత్పత్తి సంస్థలు మార్కెట్లో ఉన్న డిమాండ్ మేరకు ఉత్పత్తి చేస్తుంటాయి. తగిన లాభాలున్నాయని భావించినప్పుడే విస్తృతంగా అమ్ముతాయి. ఒకవైపు కేసుల తగ్గుదలతో రెమిడెసివిర్ ఉత్పత్తి కూడా ఆ మేరకు తగ్గించినట్టు తెలిసింది. అదే సమయంలో విదేశాల నుంచి ఉన్న డిమాండ్‌తో కొంత మేరకు ఉత్పత్తి కొనసాగిస్తూనే ఉన్నది. అయితే దేశంలో, రాష్ట్రంలో అనూహ్యంగా పెరిగిన డిమాండ్‌ను మాత్రం చేరుకోలేదు.ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రయివేటు ఆస్పత్రుల్లో 5767 మంది చికిత్స పొందుతుండగా వారిలో 1728 మంది వెంటిలేటర్ తో కూడిన ఐసీయూల్లో, 2612 మంది ఆక్సిజన్ బెడ్లపై ఉన్నారు. అదే విధంగా ప్రభుత్వాస్పత్రుల్లో 1326 మంది ఆక్సిజన్ బెడ్లపైన, 392 మంది వెంటిలేటర్ తో కూడిన బెడ్లపైన చికిత్స తీసుకుంటున్నారు. ప్రతి రోజూ సీరియస్ కేసులు ఆస్పత్రులకు వస్తూనే ఉన్నాయి. సాధారణంగా ఆ రోగుల్లో కొద్ది మందికి మాత్రమే దీన్ని ఉపయోగిస్తున్నారు. ఆరు రోజుల కోర్సు కింద ఇస్తున్నారు..అయితే కొన్ని చోట్ల మూడు రోజుల్లోనే వచ్చిన స్టాకు అయిపోయిందంటూ రోగుల బంధువులనే సమకూర్చుకోవాలని చెప్పటంతో ఆందోళన నెలకొంటున్నది.ఒకవైపు ప్రభుత్వ తప్పుడు విధానాలు, ప్రాణాలను నిలిపే ఔషధాలు (లైఫ్ సేవింగ్ మెడిసిన్స్) ఉత్పత్తికి ప్రయివేటుపై ఆధారపడటం ఇబ్బందికరంగా ఉంటే మరోవైపు బ్లాక్ మార్కెటింగ్ తో మరిన్ని సమస్యలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే ప్రజల నుంచి వచ్చిన డిమాండ్ తో కేంద్ర ప్రభుత్వం రెమిడెసివిర్ ఎగుమతులపై నిషేధం విధించింది. ఇంజెక్షన్‌ను ఓపెన్ మార్కెట్లో కాకుండా నేరుగా డ్రగ్ కంట్రోల్ ఆఫ్ ఇండియా అనుమతించిన ఆస్పత్రుల్లో రోగులకు ఉపయోగించేందుకు మాత్రమే వాడాల్సి ఉంది. అయితే అందుకు భిన్నంగా బ్రోకర్ల వద్ద ఇంజెక్షన్లు దొరుకుతుండటంతో దీన్ని నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్రాలకు ఉచిత సలహా పడేసి కేంద్రం చేతులు దులుపుకుంది. గతంలోనూ ఈ ఇంజెక్షన్ బ్లాక్ మార్కెట్ అవుతుందన్న విమర్శలతో అధికారులు హడావుడిగా కొన్ని ఆస్పత్రులను తనిఖీ చేశారు. అయితే మళ్లీ కరోనా రెండో దశ ప్రారంభమైంది. దీంతో రెమిడెసివిర్ కూ డిమాండ్ పెరిగింది. అలాగే బ్లాక్ మార్కెటింగ్ పంజా విసురుతోంది. ఇక దీన్ని నిలువరించి ప్రాణాపాయస్థితిలో ఉన్న అవసరమైన రోగులకు మందు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సీఎం అభ్యర్థిగా జానా పేరు



నల్గొండ, ఏప్రిల్ 16,:ఒకవైపు ఎండలు మండిపోతుంటే.. మరోవైపు నాగార్జునసాగర్‌లో ఉపఎన్నిక వేడి సెగలు రేపుతోంది. ఈ రాజకీయ అగ్నిఎవరికి వెూదం కలిగిస్తుందో.. ఇంకెవరికి ఖేదంగా మారుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది. కాంగ్రెస్ నుంచి సీనియర్ నేత, మాజీ మంత్రి కె. జానారెడ్డి బరిలో ఉన్నారు. 2018 ఎన్నికల్లో ఓడినా.. ఈ దఫా ఉపఎన్నికలో మాత్రం ఆయన గెలవాలన్న పట్టుదల కాంగ్రెస్‌లో కనిపిస్తోంది. పెద్దాయనకు సైతం ఇది జీవన్మరణ సమస్యగా మారింది. 35 ఏళ్లపాటు ఇదే ప్రాంతం నుంచి జానారెడ్డికి గెలుపోటములు పలకరిస్తున్నాయి. అవన్నీ ఇప్పుడు చర్చలోకి రావడం లేదు. జానారెడ్డి గెలిస్తేనే ఆయనకు రాజకీయ భవిష్యత్ ఉంటుందని.. కాంగ్రెస్ రాష్ట్రంలో నిలబడుతుందనే టాక్ ప్రజల్లోకి బలంగా వెళ్లిపోయింది. అందుకే తమ అమ్ముల పొదిలోని అస్త్రశస్త్రాలను బయటకు తీస్తోంది కాంగ్రెస్. కాంగ్రెస్ పార్టీలో అభిప్రాయాలు వ్యక్తం చేయడానికి నేతలు వెనకాడరు. హైకమాండ్ ఆదేశిస్తే తప్ప నోటికి తాళాలు వేయరనే ప్రచారం ఉంది. అలాంటి కాంగ్రెస్ నాగార్జునసాగర్ ఉపఎన్నికలో కలిసి నడుస్తోంది. కేడర్ ఆశ్చర్యపోయే విధంగా ప్రచారం సాగిస్తోంది. అయితే.. బైఎలక్షన్‌లో గెలవడానికి ఆ వ్యూహం సరిపోదని భావించారో ఏమో కొత్త నినాదం అందుకున్నారు. పెద్దాయన జానారెడ్డే కాంగ్రెస్ నుంచి సీఎం అభ్యర్థిగా ప్రచారం మొదలుపెట్టారు నాయకులు. ఈ ఉపఎన్నిక సీఎం అభ్యర్థిని నిర్ణయించే పోరు కాకపోయినా.. 2023 ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఒక పాచిక అయితే విసిరారు. 2018 ఎన్నికల సమయంలోనూ ఇలాంటి ప్రచారం జరిగినా.. పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు. కాంగ్రెస్‌లో ఇది జరిగే పనేనా అని అనుకున్నారు. ఆ ఎన్నికల్లో జానారెడ్డి ఓడిపోవడంతో ఎక్కడివారు అక్కడే గప్‌చుప్ అయ్యారు. ఇప్పుడు నాగార్జునసాగర్ ఉపఎన్నికలో మాత్రం 2018 కంటే బలంగా పెద్దాయనే సీఎం అభ్యర్థి అని ప్రచారం మొదలుపెట్టేశారు. జానారెడ్డికి మద్దతుగా సాగర్‌లో ప్రచారం చేస్తున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి నోటి నుంచి ఈ మాటలు బయటకొచ్చాయి. పీసీసీ చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమక్షంలోనే ఆయన ఈ నినాదం ఎత్తుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో ఒకసారి ఉత్తమ్ ఇదే విధంగా కామెంట్స్ చేశారు కూడా. అందుకే కోమటిరెడ్డి ఎత్తుకున్న నినాదంపై ఆయన నుంచి ప్రతికూలత రాలేదు. ఒక్క ఉత్తమే కాదు ఇతర కాంగ్రెస్ నాయకుల నుంచి కూడా వ్యతిరేకంగా సౌండూ రీసౌండూ లేదు. కస్సుమని రియాక్ట్ అయ్యే కొందరు నేతలు సైతం పెదవి విప్పడం లేదు. దీంతో జానారెడ్డి గెలుపుకోసం కాంగ్రెస్ నాయకులు వ్యూహాత్మకంగానే ఈ నినాదం ఎత్తుకున్నారని ప్రచారం జరుగుతోంది. సాగర్‌లో ఇప్పుడు గట్టెక్కితే.. 2023కు ఇంకా సమయం ఉంటుంది. అప్పటిలోగా ఏదైనా జరగొచ్చు. కానీ.. జానారెడ్డిని సీఎం అభ్యర్థిగా ప్రొజెక్ట్ చేస్తే అది ఓటర్లకు పాజిటివ్ సిగ్నల్స్ పంపుతుందన్నది కాంగ్రెస్ నాయకుల ఆలోచన. మరి.. ఈ స్లోగన్ హస్తం పార్టీకి ఏ మేరకు వర్కవుట్ అవుతుందో చూడాలి.

## బత్తాయి రైతులకు కరోనా కష్టాలు

నల్గొండ, ఏప్రిల్ 16, :కరోనా (కోవిడ్?19) ప్ర భావానికి బత్తాయి రైతు ఆగమాగమవుతున్నాడు. లక్షలాది రూపాయల పెట్టుబడులతో ఉమ్మడి నల్ల గొండ జిల్లాలో వేలాది ఎకరాల్లో బత్తాయి తోటలను సాగుచేస్తున్నారు. ప్రతి ఏటా రైతులు కత్తెర పంటపై కొంత ఆదాయం పొందుతూ ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చి పెడుతున్నారు. లాక్‌డౌన్ వల్ల బయటి రాష్ట్రాలకు ఎగుమతులకు అనుమతులు లేకపోవడం, స్థానిక మార్కెట్ అంతగా ఆదుకోలేకపోవడం వల్ల రైతులకు నష్టాలు తప్పేలా లేవు. జిల్లాలో 46వేల ఎకరాల్లో బత్తాయి సాగవుతోందనని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. వీటి ద్వారా ఈ కత్తెరలో కనీసం 43వేల టన్నుల బత్తాయి దిగుబడి వస్తుందని అంచనా వేశారు.గత ఏడాది ఈ సీజన్‌లో ఇదే ఏప్రిల్ నెలలో టన్ను బత్తాయిలకు తోటల దగ్గరనే దళారులకు రూ.40వేలకు విక్రయించారు. మే మొదటి వారంలో టన్నుకు రూ.50వేలకు విక్రయించారు. కానీ, ఈ ఏడాది మా ర్చిలో టన్నుకు రూ.15వేల చొప్పున మాత్రమే ధర పలికింది. గత నెల చివరి వారంలో హైదరాబాద్ కొత్తపేట మార్కెట్‌కు ఒకరోజు నాలుగైదు టన్నుల బత్తాయిలు తీసుకెళ్లిన రైతులకు టన్నుకు రూ.36వేలనుంచి రూ.38వేల వరకు ధర పలికింది. కానీ, ఆ తర్వాత అకస్మాత్తుగా టన్ను ధర రూ.25వేల నుంచి 20వేల వరకు పడిపోయింది. గడిచిన వారం రోజులుగా హైదరాబాద్ కొత్తపేట మార్కెట్‌లో టన్ను బత్తాయికి రూ.10వేల నుంచి రూ.12వేలకు మించి రావడం లేదని వాపోతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన మేరకు జిల్లా యంత్రాంగం బత్తాయి రైతుల దిగుబడులను విక్రయించేందుకు సహాయ సహకారాలు అందజేస్తామని చేసిన ప్రకటనలు కేవలం కలగానే మిగిలిపోయాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. కాగా, లాక్‌డౌన్ ఉన్నా, మహారాష్ట్ర నుంచి కమలా, బత్తాయి, ద్రాక్ష, దానిమ్మ వంటి పండ్ల దిగుబడులు హైదరాబాద్ కొత్తపేట మార్కెట్‌కు వస్తున్నాయని చెబుతున్నారు. దీంతో ఉమ్మడి నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో పండిన కత్తెర బత్తాయి పంట తోటల్లోనే నిలబడిపోయింది. మరో 15రోజులకు మించి బత్తాయిలు తోటల్లో నిలబడేలాలేవని, ఇప్పటికే కాయలు పసుపు రంగుకు మారుతుండటంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని చెబుతున్నారు. ఎండలు పెరుగుతుండటంతో కాయ రాలిపోయే ప్రమాదం కూడా పొంచి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఢిల్లీ, నాగపూర్, మద్రాస్, కలకత్తా, కేరళ తదితర ప్రాంతాలకు ఎగుమతికి అనుమతిస్తేనే తమకు ఊరట లభిస్తుందని పలువురు బత్తాయి రైతులు పేర్కొంటున్నారు.

## ప్రాథమిక దశలోనే కరోనా ను నియంత్రించేందుకు కృషి చేయాలని వినతిపత్రం అందజేత

**జన్ సాహస్ సంస్థ వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్**







పరిగి ఏప్రిల్ 16 ప్రజా పాలన ప్రతినిధి : మహారాష్ట్ర నుండి తిరిగి వస్తున్న కూలీలకు కరోనా టెస్టులు చెయ్యాలని కోరుతూ జన్ సాహస్ సంస్థ వికారాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం కుల్కచర్ల మండల తహశీల్దార్ అశోక్ కి ఎస్సై విఠల్ రెడ్డి కి, మండల వైద్యాధికారి మురళి కృష్ణ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. టెస్టులు చేసుకోకుండా నేరుగా గ్రామాల్లోకి, తండాలోకి వెళ్లడంతో పాజిటివ్ కేసులు పెరిగే అవకాశం ఉందని ఇంకానైనా అధికారులు స్పందించి కరోనా టెస్టులు చెసి ప్రాథమిక దశలోనే కరోనాను నియంత్రించేందుకు కృషి చెయ్యాలని కోరడం జరిగింది.

## ఫారెస్ట్ డిపార్ట్మెంట్ తో సమీక్ష సమావేశం - ఎమ్మెల్యే సంజయ్ మున్సిపల్ చైర్పర్సన్ శ్రావణి

**జగిత్యాల అర్బన్ లంగ్స్ స్పేస్ పార్క్ ఏర్పాటు బతుకమ్మ కుంట అభివృద్ధి**



జగిత్యాల, ఏప్రిల్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కేంద్రం జిల్లా అటవీశాఖ కార్యాలయంలో జగిత్యాల అర్బన్ లంగ్స్ స్పేస్ పార్క్ మరియు సరంగపూర్ బతుకమ్మ కుంట అభివృద్ధి పై స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జగిత్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ డా.బోగ.శ్రావణి ప్రవీణ్ సమీక్ష నిర్వహించారు. జగిత్యాల ప్రజలకు అబరిపేటలో ఆహ్లాదకరమైన అర్బన్ లంగ్స్ స్పేస్ పార్క్ ఏర్పాటు చేయాలని అందుకు మున్సిపల్ అధికారులకు అటవీశాఖ సహకరించాలన్నారు, పార్కు ఏర్పాటులో నిధుల కొరత ఏమైనా ఉంటే మున్సిపల్ నుండి నిధులు వెచ్చించాలన్నారు. సరంగపూర్ లోని బతుకమ్మ కుంటను ఆధునికరించి ఆహ్లాదకరమైన పార్కుగా ఏర్పాటు చేసి సుందరికరించి ఒక పర్యాటక ప్రాంతం ల అభివృద్ధి పరచాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి వెంకటేశ్వర రావు, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, డి.ఈ లచ్చిరెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రణీత్ కౌర్, హరితహారం ఇంచార్జి విద్యాసాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కష్టంలో తోడున్నప్పుడే మానవజన్మకు సార్థకత:కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

అమలయ్యే విధంగా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో 4 శాతం రిజర్వేషన్లను దివ్యాంగుల కోసం అమలు చేస్తామన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద దివ్యాంగుల వివాహాలకు రూ. 1,25,145 చొప్పున చెల్లిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తామని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

దివ్యాంగులకు పంపిణీ చేసిన పరికరాలు

త్రిచక్ర (రిట్రోఫిట్టెడ్) మోటార్ బైక్‌లు 900, బ్యాటరీ వీల్‌చైర్స్ 650, ల్యాప్‌టాప్‌లు 300, 4జీ స్మార్ట్‌ఫోన్‌లు 400, డైసీ ప్లేయర్స్ 120, త్రిచక్ర వాహనాలు 1,500, వీల్ చైర్స్ 2,000, చంక కర్రలు 3,000, వినికిడి యంత్రాలు 1,460, అంధుల చేతికర్రలు 2,065, ఎంపీ-3 ప్లేయర్స్ 800, బ్రెయిలీ బుక్స్ 478, ఇన్నొవేటివ్ స్మార్ట్ కేన్స్ 165, ఇన్నొవేటివ్ వీల్స్‌చైర్స్ ఫర్ క్రికెటర్స్ 13, ఇన్నొవేటివ్ క్రచెర్స్ 155, ఆర్టిఫిషియల్ లింబ్స్ 334, క్యాలీపెర్స్ 260, బ్యాటరీ ట్రై సైకిళ్లు 2,000.

## తెలంగాణ కోర్టులో విచారణ ఆన్ లైన్ లోనే

హైదరాబాద్, ఏప్రిల్ 16, :లంగాణ హైకోర్టులో కేసుల విచారణలు ఇక మీదట పూర్తిగా ఆన్‌లైన్‌లో జరగనున్నాయి. ప్రస్తుతం కొన్ని బెంచ్‌లు ఆన్‌లైన్‌లో, మరికొన్ని ఆఫ్‌లైన్‌లో విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. అయితే, కరోనా వ్యాప్తి దృష్ట్యా అన్ని బెంచ్‌లు ఆన్‌లైన్‌లోనే విచారణ చేయాలని హైకోర్టు నిర్ణయించింది. ఈ మేరకు పాక్షికంగా ప్రత్యక్ష విచారణ విధానం రద్దు చేస్తున్నట్లు హైకోర్టు ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా వెలువడ్డాయి.కొవిడ్ కారణంగా ఆన్‌లైన్ ద్వారా విచారణ జరిపే విధానం వెంటనే అమల్లోకి వస్తుందని తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వుల మేరకు ఇక సింగిల్, డివిజన్ బెంచ్‌లు సహా లార్జ్ బెంచ్‌లు సైతం వర్చువల్ విధానంలోనే విచారణ జరగనుంది

## నేలకొండపల్లిలో తుమ్మల విస్తృత పర్యటన

**పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి..**



పాలేరు ఏప్రియల్ 16 (ప్రజాపాలన ప్రతినిధి) :ఖమ్మం జిల్లా:-నియోజకవర్గం నేలకొండపల్లి మండలం లో పలు కార్యక్రమాలు కు హాజరైన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నేలకొండపల్లి మండలం లో ముజ్జుగుడెం గ్రామం లోతెరస కార్యకర్త కుమారుడు అన్న ప్రాసన కార్యక్రమం కి హాజరై చిరంజీవిని ఆస్వీరదించారు అనంతరం రాజేశ్వర పురం గ్రామం లో ఇటివల మృతి చెందిన ఇస్లవత్ సోని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు చెరువుమాదారం,కొత్త కొత్తూరు గ్రామాల లో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శిం చారు. ఈ కార్యక్రమంలో తుమ్మల వెంట పార్టీ నాయకులు. సాధు రమేష్ రెడ్డి, బండి జగదీష్,ఉన్నారు.ఈకార్యక్రమంలోనెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేశ్,వెన్నపుసల సీతారాములు,వేగినటి లక్ష్మీ నరసయ్య, పశుగణాభివృద్ధి చైర్మన్ కొర్లకుంట నాగేశ్వర రావు, మదాసు ఉపేందర్, జొన్నలగడ్డ రవి,మంకెన వెంకటేశ్వర రావు, ఇస్లవత్ బాలాజీ, కొండా మైహిపాల్,కొమ్మూరి నరేష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలి..!

**ఎస్జిటియు జిల్లా అధ్యక్షులు మద్దెల**



భద్రాద్రి, కొత్తగూడెం, ఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా మహమ్మారి సెకండ్ వేవ్ లో విపరీతంగా విజృంభిస్తున్న సందర్భంలో దానిని అరికట్టిలి లితరిమికొట్టడానికి ముందస్తు జాగ్రత్తగా ప్రతి ఒక్కరూలి లివ్యాక్సిన్ వేయించుకోవాలి అని సెకండరీ గ్రేడ్ టీచర్స్లి లియూనియన్ జిల్లా అధ్యక్షులు మరియు అభ్యుదయ కళా సేవ సమితి జిల్లా అధ్యక్షులు మద్దెల శివకుమార్ పిలుపునిచ్చారు.16 04 2020 నాడు స్థానిక పాత కొత్తగూడెం లోని ప్రైమరీ అర్బన్ హెల్త్ సెంటర్ లో కోఆర్డినేటర్ శ్రీ పొన్నెకంటి రాజు ఆధ్వర్యంలో మద్దెల కో వ్యాక్సిన్ టీకాను వేయించుకున్నారు ఈ సందర్భంగా మద్దెల మాట్లాడుతూ కరో నా మహమ్మారి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని దీన్ని అరికట్టడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ మరియు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఈటల రాజేందర్ గారి నేతృత్వంలో ప్రజల రక్షణ కొరకు అన్ని రకాల చర్యలు తీసుకుంటూ వ్యాక్సిన్ను తగినంతగా అందుబాటులో ఉంచుతున్న దని ప్రతి ఒక్కరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంతేగాక కరోనా మహమ్మారి కట్టడికి ప్రతి ఒక్కరూ మాస్కు తప్పనిసరిగా ధరించాలని భౌతిక దూరాన్ని కూడా పాటిస్తూ తరచుగా శానిటైజర్ ని ఉపయోగించాలని మద్దెల విజ్ఞప్తి చేశారు .ఈ సందర్భంగా భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం నాయకులు అంతోటి పాల్ మరియు నాగేందర్ బుస్సీ లు కూడావ్యాక్సిన్ వేయించుకున్నారు.లిఈ కార్యక్రమంలో మద్దెల శివ కుమార్ సెంటర్ కో ఆర్డినేటర్ శ్రీ పొన్నెకంటి రాజు వైద్య సిబ్బంది లతోపాటు భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘంలి లిజిల్లా ప్రధాన కార్యదర్శి మంద హనుమంతు నాయకులు అంతోటి పాల్ మరియు నాగేందర్ బుస్సీ లు పాల్గొన్నారులి.

# అంబేద్కర్‌కు నివాళులు



మధిరఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 130 వ జయంతి వేడుకల ను పురస్కరించుకొని మధిర లో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవి కుమార్ గారు మరియు పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా లింగాల రవికుమార్ గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ప్రజల హక్కుల కోసం దేశాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప దేశభక్తుడు అందరివాడు అంబేద్కర్ అని కుల వ్యవస్థ కారణంగా విద్యా ఉద్యోగ ఆర్థిక రాజకీయ సామాజికంగా అణిచివేతకు గురైన అనగారిన వర్గాల చైతన్యానికి అభ్యున్నతికి తన జీవితాన్ని దార పోశారని మహిళలకు సమాన హక్కులు కావాలని పోరాడి కేంద్ర మంత్రి పదవిని త్యజించిన గొప్ప మానవతావాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని లింగాల అన్నారు కుల రహిత సమాజ నిర్మాణం కోసం పాటుపడిన సాంఘిక విప్లవకారుడు అని అంబేద్కర్ ఆశయాలు సాధనకై నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉన్నదని రవి కుమార్ అన్నారు ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు జూ గుంట్ల శ్రీనివాసరావు ముత్త మాల ప్రసాద్ గారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉద్యమ త్యాగాల వలన లభించిన రిజర్వేషన్లను అనుభవిస్తున్న ఉద్యోగులు తమ బాధ్యతలను గుర్తించి అంబేద్కర్ ఆశయ సాధనకై కృషి చేయాలని ప్రజలను చైతన్యం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు మోట పోతుల బాబురావు బుర్రి బాబు మిల్కీ రాజు రామాల రాజు నల్లపు రవి కడియాల పుల్లయ్య కె భాగ్యరాజ్ తదితరులు పాల్గొన్నారు

# కోవిడ్ పరీక్షల కోసం వచ్చిన మహిళ మృతి

**- సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సొమ్మసిల్లి పడిపోయిన పట్టించుకోని వైద్యులు**



క్యాతనపల్లి , ఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి:కోవిడ్ పరీక్షల కోసం వచ్చి క్యూ లైన్ లో నిరిక్షించి, ఓపిక నసించి, అక్కడి కక్కడే మహిళ మృతి చెందిన ఉదంతం రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం చోటుచేసుకుంది.సింగరేణి విశ్రాంత కార్మికుడు చెల్లంగి బాల శివరాం భార్య భాగ్యలక్ష్మి (65) వైద్య పరీక్షలు పొందకుండా నే మృతి చెందారు. సింగరేణి ఏరియా ఆసుపత్రిలో సొమ్మసిల్లి పడిపోయిన పట్టించుకోని ఈ సంఘటన పై స్థానికులు ఆసుపత్రి వర్గాల పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే.. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి యాజమాన్యం ప్రతిష్టాత్మకంగా సింగరేణి కార్మికులకు, కుటుంబసభ్యులకు కోవిడ్ పరీక్షలు నిర్వహించేందుకు ఏరియా ఆసుపత్రిలో పరీక్షలతో పాటు ఐసోలేషన్ కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగింది. శుక్రవారం సింగరేణి విశ్రాంత కార్మికుడు చెల్లంగి బాల శివరాం తన భార్య. భాగ్యలక్ష్మి తో కలిసి కోవిడ్ పరీక్షల నిమిత్తం ఏరియా ఆసుపత్రికి వచ్చారు. పరిక్షల కోసం వరుస క్రమంలో నిలబడి సొమ్మసిల్లి పడిపోవడం జరిగింది. అయితే అమెను ఎవరూ పట్టించుకోకుండా పోవడం ,వైద్యులు స్పందించకపోవడంతో భాగ్యలక్ష్మి (65) అక్కడి కక్కడే మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు.అలస్యంతో అంబులెన్స్ ద్వారా క్యాజువాలిటీకి తరలించగా ఆసుపత్రి సిబ్బంది మాత్రమే మహిళ ప్రాణాన్ని రక్షించేందుకు ప్రయత్నించారని , అందుబాటలో వైద్యులు లేకపోవడం వల్ల నిండు ప్రాణం బలికావడం జరిగిందని స్థానికులు పేర్కొన్నారు.ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో పాటు సరిఐన వసతులు లేక పోవడంతో ప్రాణం పోసే వైద్యశాలలోనే ప్రాణం పోవడంతో ఆసుపత్రి వర్గాల పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

కోడ్ పరీక్షల వద్ద అసౌకర్యాలు :

సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కోవిడ్ పరీక్షలు నిర్వహించే స్థలంలో మౌళిక వసతులు కల్పించడంలో ఆసుపత్రి వైద్యాధికారులు విఫలమయ్యారి కోవిడ్ పరీక్షలకు వచ్చిన కార్మికులు ఆరోపిస్తున్నారు. టెంట్, కుర్చీలు, క్యూ లైన్ వంటి సౌకర్యాలు లేకపోవడంతో వరుస క్రమంలో నిలబడేవారు ఇబ్బందులకు గురౌతున్నట్లు చర్చించు కుంటున్నారు. మృతురాలి భర్త మాట్లాడుతూ.. తన భార్య కోవిడ్ పరీక్షల నిమిత్తం వచ్చి మరణించడం జరిగిందని బోరున విలపించాడు. ఆర్కే5 హెడ్ ఓవర్మెన్ గా విధులు నిర్వహించి విశ్రాంత కార్మికునిగా ఉంటున్నానని అన్నారు. భార్యభర్తలు ఇద్దరికి సింగరేణి ఆరోగ్య పథకంలో 40 వేల రూపాయలు కట్టానని విలపించడాడు. ఉన్నతాధికారులు స్పందించి ఏరియా ఆసుపత్రి అధికారుల నిర్లక్ష్యం పై విచారణ చేపట్టాలి కార్మికులు కోరుతున్నారు.



# ఆటోలో పరిమితికిమించి వెళ్ళరాదు

**ఎస్ఐ దేవంబోట్లరాజు**



పరిగి ఏప్రిల్ 16 ప్రజా పాలనా ప్రతినిధి : కరోనా వ్యాధి విస్తరిస్తున్న తరుణంలో ప్రజలను ఆటోలో పరిమితికి మించి తీసుకు వెళ్ళారాదని ఎస్ఐ దేవంబోట్ల రాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో అంబేద్కర్ చౌరస్తాలో ఆటో నిర్వాహకులకు, ప్రయాణికులకు కోవిడ్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు, ప్రయాణికులు ఎల్లప్పుడూ మాస్కులు ధరించి ఉండలని సూచించారు.ప్రభుత్వ జీవో-68 నిబంధనల ప్రకారం గ్రామంలోని ప్రతి ఒక్కరూ మాస్కు ధరించాలని,సామాజిక దూరం తప్పనిసరిగా పాటించలన్నారు. బహిరంగ ప్రదేశాలలో గాని, పనిచేయుచున్న స్థలంలో గాని,వ్యాపార లావాదేవీల విషయంలో, రవాణా సందర్భంలో పై నియమాలను పాటించాలని సూచించారు. జీవో-69 నిబంధనల ప్రకారం సభలు,సమావేశలు, ఊరేగింపులు, విందులు చేయరాదన్నారు.నెలలో వచ్చే పండుగల విషయంలో ఉగాది, శ్రీరామనవమి,మహావీర జయంతి,రంజాన్ మరియు ఇతర పండుగలకు అనుమతి లేదని తెలిపారు.పై నిబంధనలు ఉల్లంఘించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.గ్రామంలో శాంతి భద్రతల దృష్ట్యా ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించి, అత్యవసర పరిస్థితులలో 100 డయల్ ను వినియోగించుకోవాలన్నారు. అనంతరం దిర్సంపల్లి గ్రామంలో భవాని దాబా యజమాని మాస్కు ధరించనందుకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలో కరోనా పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు మాస్కులు ధరించి, అత్యవసరం అయితేనే బయటికి రావాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్కాలు పట్టివేత

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల కేంద్రానికి చెందిన మణికంఠ కిరణం అండ్ జనరల్ స్టార్ యజమాని చీకటిమల్ల నాగభూషణం తన దుకాణంలో నిషేధిత గుట్కా ప్యాకెట్ లు అమ్ముతున్న సమాచారం మేరకు భువనగిరి ఎస్ ఓ టి పోలీసులు దాడి చేసి 80 వేల రూపాయల విలువ గల గుట్కా ప్యాకెట్లను పట్టుకొని కేసు నమోదు చేసి స్థానిక పోలీసులకు అప్పగించగా స్థానిక ఎస్సై రాఘవేందర్ గౌడ్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# షర్మిల బ్యాక్ గ్రౌండ్...పై చర్చ

హైదరాబాద్, ఏప్రిల్ 16, :014 తర్వాత తెలంగాణలో ప్రతిపక్షాలు ఏ కార్యక్రమం చేయాలని భావించినా సరే సీఎం కేసీఆర్ నుంచి తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉండేది అనే సంగతి అందరికీ తెలిసిందే. చాలామంది నాయకులు కార్యక్రమాలు చేయడానికి ముందుకు వచ్చినా సరే కొన్ని కొన్ని పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం పోలీసుల నుంచి అనుమతి లేకపోవడంతో వెనక్కి తగ్గిన పరిస్థితి ఉండేది. అయితే ఇప్పుడు మాత్రం తెలంగాణలో పార్టీ పెడుతున్న వైయస్ షర్మిల విషయంలో అటువంటి వాతావరణం కనపడటం లేదు.ఏ కార్యక్రమం చేయాలని భావించిన సరే సీఎం కేసీఆర్ నుంచి పరోక్షంగా సహాయ సహకారాలు ఉన్నాయని పోలీసులు వెంటనే అనుమతి ఇస్తున్నారని అంటున్నారు. ఖమ్మం లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో షర్మిల సీఎం కేసీఆర్ ను టార్గెట్ గా చేసుకుని తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. అయినా సరే ఇందిరాపార్కు వద్ద నిరసన కార్యక్రమానికి పోలీసులు అనుమతి కూడా ఇవ్వడం జరిగింది.అసలు తెలంగాణలో టిఆర్ఎస్ కోసం పనిచేస్తున్నారు అనే అనుమానాలు కూడా బలపడుతున్నాయి. భవిష్యత్తులో ప్రతిపక్షాలు లేకుండా చేయాలని భావించిన సీఎం కేసీఆర్ షర్మిల విషయంలో మాత్రం సానుకూలంగా ఉన్నారని కాబట్టి దూకుడుగా ముందుకు వెళుతున్నారని టిఆర్ఎస్ పార్టీ వర్గాలు కూడా అంటున్నాయి. మరి ఏం జరుగుతుంది అనేది చూడాలి. త్వరలోనే షర్మిల పార్టీలోకి టీఆర్ఎస్ నేతలు కూడా వెళ్లే అవకాశాలున్నాయి.




ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 17, ఏప్రిల్ 2021

# 'పారిస్' వాగ్దానాలు ఏమయ్యాయి?

వాతావరణ మార్పుపై ఢిల్లీలో ఇటీవల ఒక కదలిక కనిపించింది. అదేమీ ఆ విపత్తును అరికట్టడానికి ఉద్దేశించిన కార్యాచరణ కాదు సుమా! వాతావరణ కాలుష్యానికి కారణమవుతున్న హరితగృహ వాయువుల ఉద్గారాలను అరికట్టడానికి సంబంధించి నెట్ జీరో లక్ష్యం గురించిన భారత్ ఎలాంటి వైఖరి అనుసరించాలనే విషయమై జరిగిన చర్చల గురించి నేను ప్రస్తావిస్తున్నాను. మానవ చర్యల మూలంగా వాతావరణంలోకి చేరుతున్న హరిత గృహ వాయువుల పరిమాణం, వాతావరణం నుంచి తొలగిస్తున్న ఆ వాయువుల పరిమాణం కంటే ఎక్కువగా లేని పరిస్థితిని నెలకొల్పడమే నెట్ జీరో లక్ష్యం. పారిస్ వాతావరణ సదస్సు లక్ష్యాల పరిపూర్తి విషయమై ఈ నెల 22, 23 తేదీలలో అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చొరవతో జరగనున్న ఒక ఉన్నతస్థాయి సదస్సు సందర్భంగా ఆయన ప్రత్యేక దూతగా న్యూఢిల్లీకి వచ్చిన జాన్ కెర్రీతో భారత ప్రతినిధులు ముమ్మర చర్చలు జరిపారు. ప్రపంచ నాయకుల ఎజెండాలో వాతావరణ మార్పు మళ్ళీ ప్రాధాన్యం వహించడం ఒక శుభవార్త కాగా ఆ సంక్షోభానికి సంబంధించి తప్పుడు విషయాలపైనే మనం చర్చించడం నిస్సందేహంగా ఒక దుర్వార్త. ఢిల్లీలో చర్చలను గమనిస్తే వాతావరణ మార్పును అరికట్టడంలో అన్ని దేశాలూ సమస్థాయిలో వ్యవహరించాల్సిన ఆవశ్యకత గురించి నొక్కి చెప్పేఅవకాశాన్ని మనం మరొకసారి కోల్పోతున్నామనే భావన కలుగుతుంది. వాతావరణ మార్పును అరికట్టేందుకు ఉద్దేశించిన పారిస్ ఒప్పందంలో భాగస్వాములయిన దేశాలు, 202-30 దశాబ్దంలో హరిత గృహ వాయువుల ఉద్గారాన్ని నిరోధించేందుకు ప్రపంచ దేశాలు స్వచ్ఛందంగా నిర్దేశించుకున్న లక్ష్యాలను నెరవేర్చడం కోసం తగిన చర్యలు చేపట్టాయా లేదా అనే విషయమై చర్చలు జరగలేదు. వివిధ దేశాలు స్వయంగా నిర్దేశించుకున్న లక్ష్యాలు వాస్తవానికి భూతాపాన్ని అరికట్టేందుకు దోహదం చేసేలా లేవు. ఈ అంశాలపైన కాకుండా నెట్ -జీరో లక్ష్యం పైనే చర్చలు జరగడం పూర్తిగా అర్థరహితం. ఎందుకు అర్థరహితమో వివరిస్తాను. వివిధ దేశాలు ప్రకటించిన నెట్-జీరో లక్ష్యం సారరహితమైనది. అదొక ఆకాంక్షాయుతమైన భావన మాత్రమే. ఆ భావనను ఆచరణలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయవలసిఉంటుంది. 2050 నాటికి హరిత గృహ వాయువులను అరికట్టడంలో నెట్-జీరో లక్ష్యాన్ని సాధిస్తామని పలు దేశాలు ప్రకటించాయి. చైనా ఆ లక్ష్యాన్ని 2060 సంవత్సరం నాటికి సాధించేందుకు నిబద్ధమయింది. అన్ని దేశాలు కలసికట్టుగా ఒకే లక్ష్యంతో పని చేయనప్పుడు వాతావరణ విపత్తును అరికట్టడం ఎలా సాధ్యమవుతుంది? అసలు 'నెట్ -జీరో' భావనే లోపభూయిష్టమైనది. అన్ని దేశాలు మరింత ఎక్కువగా హరితగృహ వాయువులను వాతావరణంలోకి వదులుతాయి. అయితే అవే ఆ వాయువులను వాతావరణం నుంచి తొలగించేందుకు చర్యలు చేపడతాయి! కాలుష్యకారక వాయువులను వాతావరణం నుంచి తొలగించడానికి ఇందుకు రెండు పద్ధతులను అనుసరించవలసి ఉంది. ఒకటి- వృక్షాలను మరింత అధికంగా పెంచడం. తద్వారా మానవచర్యల ద్వారా ఉత్పన్నమవుతున్న కార్బన్ డై ఆక్సైడ్‌ను వృక్షజాలం కట్టడి చేస్తుంది. రెండు- వాతావరణంలోకి ప్రవేశించిన బొగ్గుపులుసువాయువును అధునాతన సాంకేతికతలతో అదుపు చేయడం. అయితే ఈ రెండు పద్ధతులకు సంబంధించి పలు ప్రశ్నలకు సరైన సమాధానాలు లభించడం లేదు. వాతావరణంలోకి ఉద్గారమవుతున్న కార్బన్ డైఆక్సైడ్‌ను చెట్లు ఎంతవరకు కట్టడి చేయగలుగుతాయి? అలాగే హరితగృహ వాయువుల ఉద్గారాలను అదుపు చేసే అధునాతన సాంకేతికతలు నిజంగా మనకు అందుబాటులో ఉన్నాయా? ప్రస్తుతానికి అయితే లేవనే చెప్పక తప్పదు. ఉన్నా అవి ఇంకా ప్రయోగాత్మక దశలోనే ఉన్నాయి. కనుక వాటి గురించి ఇప్పుడు మాట్లాడుకోవడం అర్థరహితమే అవుతుంది. వాతావరణ విపత్తు నివారణకు తక్షణ ప్రాతిపదిక చేయవల్సిన, చేసితీరాల్సిన వాటి గురించి మనం తప్పక మాట్లాడుకోవాలి. అంతేగాని నెట్-జీరో లక్ష్యం గురించి కాదు. మరో ముఖ్యమైన విషయమేమిటంటే నెట్-జీరో స్వతస్సిద్ధంగా అసమమైనది. 2030 సంవత్సరం నాటికి మానవచర్యల ఫలిత కార్బన్ డై ఆక్సైడ్ ఉద్గారాలను 2010 నాటి స్థాయి ఉద్గారాలలో 45 శాతానికి తగ్గించాల్సిన అవసరమున్నదని, 2050 సంవత్సరం నాటికి అవి నెట్-జీరో స్థాయికి తగ్గితీరాలని ఐపిసిసి (ఇంటర్ గవర్నమెంటల్ ప్యానెల్ ఆన్ క్లైమేట్ ఛేంజ్) పేర్కొంది. కాలుష్యకారక వాయువుల ఉద్గారాలకు సంబంధించి అమెరికా, బ్రిటన్, జర్మనీ వంటి ఇదివరకే అభివృద్ధి చెందిన దేశాలు చైనా మొదలైన కొత్తగా అభివృద్ధి చెందిన దేశాల మధ్య పెద్ద వ్యత్యాసముంది. మరి 2050 సంవత్సరం నాటికి నెట్-జీరో లక్ష్య పరిపూర్తి ఎలా సాధ్యమవుతుంది? వాతావరణ విపత్తు తీవ్రతను దృష్టిలో ఉంచుకుంటే ఆ దేశాలు ఇప్పటికే ఆ లక్ష్యానికి చేరుకునిఉండాల్సింది. లేదా 2030 సంవత్సరం నాటికి ఆ లక్ష్యాన్ని సాధించి తీరాలి. ఎట్టి పరిస్థితులలోనూ అంతకు మించి జాప్యం జరగకూడదు. సరే, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వాతావరణ మార్పు ఒక వాస్తవమని అంగీకరిస్తున్నారు. 2050 నాటికి తమ దేశం నెట్%--%-జీరో లక్ష్యాన్ని సాధించడానికి కట్టుబడి ఉన్నదని ఆయన ప్రకటించనున్నారు. అయితే ఇదే సరిపోదు. ఆయన ఆ ప్రకటన చేసినప్పుడు చప్పట్లు కొట్టవద్దు. హర్షధ్వానాలు చేయవద్దు. పారిస్ ఒప్పందం వాగ్దానాలను 2025 సంవత్సరంనాటికి సాధించేందుకు అమెరికా కట్టుబడి ఉన్నదా అని ఆయన్ని అడగవలసిఉన్నది. 2025 సంవత్సరం నాటికి అమెరికా, తన 2005 సంవత్సరం నాటి గరిష్ఠస్థాయి ఉద్గారాల కంటే 26 నుంచి 28 శాతం తగ్గించుకుని తీరాలి. నిజానికి 2019లో అమెరికాలో హరితగృహ వాయువుల ఉద్గారాలు 2016 సంవత్సరాంతంలో కంటే అధికంగా ఉన్నాయి! ఈ దృష్ట్యా నెట్-జీరో లక్ష్యాన్ని మనం 2050 నాటికి కాకుండా 2030 నాటికే సాధించి తీరాలి. ధరిత్రి పరిరక్షణకు ఇది అత్యావశ్యకం. వాతావరణ విపత్తు తీవ్రతను జోబైడెన్ అంగీకరిస్తున్నారు. ఇది సంతోషకరమైన వార్తే. అయితే దీనివల్ల ప్రయోజనమేమిటి? ఆచరణలో ఎంతో చేయవలసి ఉంటుంది. బైడెన్ అంగీకరించినా అంగీకరించకపోయినా వాతావరణ మార్పు ఒక మహావిపత్తు. దాన్ని నివారించడంలో ఇంకెంత మాత్రం జాప్యం తగదు. ప్రపంచ దేశాలు సమష్టిగా ఆ సంక్షోభాన్ని ఎదుర్కోవాలి.

## నిజమైన సంపద మానవత్వం..

పెద్దపెద్ద భవంతులు, ఎకరాలకొద్దీ పొలాలు, విలాసవంతమైన జీవితం, ఖరీదైన వాహనాల్లో ప్రయాణం, డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేయడం సంపదగా పరిగణిస్తాం. డబ్బుతోనే గొప్పతనం, గౌరవం వస్తాయనే ఆలోచన కొంతవరకు వాస్తవమే అయినా నిజమైన సంపద ఇది కాదు!మనిషి ఏదైనా సాధించడానికి శరీరమనే ఉపాధి కావాలి. ఇది ఉన్నంతవరకే మనమేమి చేయాలనుకున్నా, ఏ లక్ష్యాన్ని చేరాలనుకున్నా సాధ్యమయ్యేది. అందువల్ల దీన్ని జాగ్రత్తగా పోషించుకోవాలి. అందుకే పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. ఇహపర సాధనకు సాధనం ఈశరీరమే. కష్టకాలంలో మన పక్కన స్నేహితులను కలిగి ఉండటమన్నది, ఎంతో గొప్ప సంపద. సంస్కారవంతులుగా, జ్ఞానవంతులుగా మనల్ని తీర్చిదిద్దేది చదువు. విచక్షణ, వివేకాలనే చక్షువులనిచ్చి మనిషిని సన్మార్గంలో పయనించేటట్లు చేస్తుంది. తన పుట్టుకకు ఇతర ప్రాణుల పుట్టుకకు భేదాన్ని తెలుసుకునే మేధనిస్తుంది. ఈ సకల చరాచర సృష్టిలో తన స్థానాన్ని, ప్రాముఖ్యాన్ని, కర్తవ్యాన్ని మనిషికి బోధపరచేది చదువే. అది చాలా విలువైన సంపద. మనిషి ఒంటరిగా జీవించలేడు. ఎదుటివారితో ఎలా మసలుకోవాలో, ఎలా సంభాషించాలో ప్రథమంగా తన కుటుంబ సభ్యులనుంచి, తన పెద్దలనుంచి గ్రహించాలి. వారి సత్ప్రవర్తనను అలవరుచుకోవాలి. అది సమాజంలో తోటివారితో ప్రవర్తించే తీరుపై ప్రతిబింబించి సత్ఫలితాలనిస్తుంది. సంబంధ, బాంధవ్యాలను నిలుపుకొనే విధంగా మన ప్రవర్తన ఉండాలి. అప్పుడే మన బంధాలు హాయిగా సాగిపోతాయి. అందరినీ కలుపుకొనే స్నేహపూర్వక ప్రవర్తన మనకు ఐశ్వర్యం లాంటిదే. సంపదంటే ధనాన్ని ఎక్కువగా సంపాదించడం కాదు. మంచినీళ్లప్రాయంగా ఖర్చు చేయడం అంతకన్నా కాదు. అలాగని ఎక్కువగా పొదుపు చేయడమూ కాదు! సంపాదన ఒక స్థాయికి చేరుకున్న తరవాత ఇక సంపాదించవలసిన అవసరంలేదన్న భావన కలగడం. దాన్నే తృప్తి అంటారు. అది మనిషికి కలగనినాడు అశాంతికి గురవుతాడు. మనశ్శాంతి కరవవుతుంది. కంటిమీద కునుకే ఉండదు. తృప్తి కొంతమందికే దక్కే అరుదైన సంపద. తమ సృజనతో అద్భుతమైన రచనలు చేసేవారు, నిష్ణాతులైన కళాకారులు, రోగుల ప్రాణాలు కాపాడే వైద్యులు, ప్రయోగశాలలో అహరహం పరిశోధనలు చేస్తూ మానవాళికి ఉపకరించే అనేక వస్తువులకు రూపకల్పన చేసే శాస్త్రవేత్తలు, భావితరాలను బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దే అధ్యాపకులు, ఎన్నో ప్రతికూల పరిస్థితుల్లో దేశాన్ని రక్షించే సైనికులు... ఏ దేశానికైనా విలువైన సంపద. మహాపురుషులందించిన జ్ఞానసంపద, మన పూర్వీకులందించిన విజ్ఞానం, పెద్దలు మనకోసం ఏర్పరచిన సదాచారాలు, సత్సంప్రదాయాలు, మన జీవితానికొక క్రమశిక్షణను, పథాన్ని ఇస్తాయి. వాటిని పాటిస్తూ, వారు చూపిన ధర్మపథంలో కొనసాగడమే ఆ వారసత్వ సంపదకు మనమివ్వగలిగే నిజమైన గౌరవం. అది ఘనమైన సంపద. దాస్యశృంఖలాలను బద్దలుచేసి దేశమాతకు స్వేచ్ఛా ఊపిరులూదడంలో తమ ధన, మాన, ప్రాణాలను కోల్పోయిన ఎందరో త్యాగధనులు తరతరాలు మనసులో నిలుపుకోవలసినవారు. వారు జాతికి అమూల్యమైన సంపద. 'మనిషి కడవరకు తోడు ఉండాల్సిదేమిటి?' అని యక్ష ప్రశ్నల్లో యక్షుడు ధర్మరాజును అడుగుతాడు. మనోబలమని సమాధానమిస్తాడు యుధిష్ఠిరుడు. మనవెంట ఎవరున్నా, ఎంత సంపద ఉన్నా మనోబలానికి సాటిరావు. మనిషి తుదిశ్వాస వరకు ఉండవలసిన ఈ సుగుణం ఎంతో అద్భుత సంపద. సంపద అనగానే మనకు వచ్చే లౌకిక దృష్టి, భావనల నుంచి బయటపడి నిజమైన సంపదను గుర్తెరగాలి. జీవితానికొక ఔన్నత్యం చేకూరేదప్పుడే!.

రావుల రాజేశం,
జమ్మికుంట, 9848811424.

# పంటల వైవిధ్యమే పోషకాహారానికి మూలం

ప్రజాస్వామ్య సౌధానికి మూలం వైవిధ్యం. సామాజికంగా, సాంస్కృతికంగా, రాజకీయంగా వివిధ ప్రజా సమూహాలు ఈ వైవిధ్యానికి ప్రాణం పోస్తాయి. అందుకే పాలనలోనూ ఈ ప్రజాస్వామిక స్వభావాన్ని ప్రభుత్వాలు సంతరించుకోవాలి. సాధారణంగా లాభాల కోసం పని చేసే 'పెట్టుబడి' వైవిధ్యానికి వ్యతిరేకం. పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పని చేసే పాలకులు కూడా ప్రజాస్వామ్యానికి వ్యతిరేకం. అందుకే అన్ని ప్రజాస్వామిక, నాగరిక విలువలనూ తుంగలో తొక్కి, ఏకస్వామ్య పాలన సాగిస్తుంటారు. పాలకుల సంస్కృతి ప్రజలను కూడా ప్రభావితం చేస్తుంది కనుక ప్రజలు తమ నిత్య జీవితంలోనూ అలాగే వ్యవహరిస్తుంటారు. తెలంగాణలో పంటల వైవిధ్యం పడిపోవడం చూస్తుంటే పాలకులలోనూ, గ్రామీణ ప్రజలలోనూ ఈ మోనో కల్చర్ ధోరణులు ఎంత బలంగా పని చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ గడ్డ మొదటి నుంచి, ప్రధానంగా వర్షాధార ప్రాంతమే. ప్రత్యేక భౌగోళిక స్వభావం కలిగి ఉన్నది. కానీ ఎప్పుడూ వైవిధ్యమైన పంటలకు ఈ నేల కేంద్రంగా ఉండేది. ఫలితంగా వైవిధ్యమైన ఆహారం ప్రజల అలవాటులో భాగంగా ఉండేది. నేల సారాన్ని బట్టి, సాగునీరు అందుబాటును బట్టి ప్రజలు పంటలు వేసేవారు. కానీ ఇప్పుడు అదంతా గడిచిపోయిన చరిత్ర. ప్రస్తుతం తెలంగాణలో కేవలం 3 లేదా 4 పంటలే 95 శాతం భూములను ఆక్రమించాయి. కాలక్రమంలో కొన్ని పంటలు కనుమరుగవుతున్నాయి. 2020 ఖరీఫ్‌లో రైతులు వరి 53,33,477, పత్తి 60,53,890, కంది 10,84,557 సోయాబీన్ 4,00,998 ఎకరాలలో సాగు చేశారు. మొత్తం 1,35,63,492 ఎకరాలలో పంటలు సాగయితే ఈ నాలుగు పంటలే 1,28,72,922 ఎకరాలలో సాగయ్యాయి. యాసంగిలో కూడా వరిని 50,58,128 ఎకరాలలో సాగు చేశారు. ఫలితంగా రెండు సీజన్లలోనూ మిగిలిన పంటల విస్తీర్ణం బాగా పడిపోయింది. ఈ ధోరణి వల్ల, సాగునీటిపై తీవ్రమైన ఒత్తిడి పెరుగుతున్నది. అన్ని పంటల సగటు దిగుబడులు పడిపోతున్నాయి. కొన్ని పంటల విస్తీర్ణం గణనీయంగా పెరగడం వల్ల, మార్కెట్ సమస్య కూడా ఎదురవుతున్నది. నిల్వ కోసం అవసరమైన గిడ్డంగుల కొరత కూడా ఏర్పడుతున్నది. ఒకేసారి వ్యవసాయ కార్యకలాపాలు జరగడం వల్ల కూలీల కొరత సైతం ఏర్పడుతున్నది. యంత్రాల కిరాయిలతో సహా అన్ని రకాల సాగుఖర్చులు పెరిగి రైతులకు నికర ఆదాయాలు పడిపోతున్నాయి. కొన్ని వాణిజ్య పంటలకే డిమాండ్ పెరిగి, భూముల కౌలు ధరలు కూడా పెరిగిపోతున్నాయి. ఇప్పుడు మార్కెట్ మాత్రమే రాష్ట్ర పంటల ప్రణాళికను శాసిస్తున్నది. వాతావరణంలో వస్తున్న మార్పులను ఏ మాత్రం పట్టించుకోకుండా పంటలను ప్రోత్సహించే ధోరణి తెలంగాణ పాలకులలో ఎక్కువగా ఉంది. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా భూగర్భ జలాలను అడుగంటి పోయేటట్లు చేస్తున్నా, ఫలితంగా యాసంగి సీజన్‌లో పంటలు ఎండిపోతున్నా, ప్రభుత్వానికి పట్టడం లేదు. వాస్తవానికి రాష్ట్ర ప్రజల ఆహార అవసరాలు, పశువుల ఆహార అవసరాలు, రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ ఆధారిత పరిశ్రమల ముడిసరుకు అవసరాలు దృష్టిలో ఉంచుకుని ఏ ప్రభుత్వమైనా రాష్ట్రంలో ఉన్న సాగుభూములను ఉత్పత్తికి ఉపయోగించుకోవాలి. అందుకు అనుగుణంగా రైతులతో కలసి గ్రామ, మండల స్థాయిలో ప్రణాళికలు రచించుకోవాలి. బఫర్ స్టాక్, ప్రకృతి వైపరీత్యాలు దృష్టిలో ఉంచుకుని కొంత అదనంగా ఉత్పత్తి ప్రణాళిక రూపొందించుకోవచ్చు. ఈ అవసరాలు తీరాక అంతగా భూములు మిగిలితే, అప్పుడు ప్రభుత్వ వ్యవసాయ మార్కెటింగ్ శాఖతో కేంద్రం, ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు, కంపెనీలు చేసుకునే ముందస్తు ఒప్పందాల ప్రాతిపదికన ఇతర రాష్ట్రాల కోసం, దేశాల కోసం కూడా పంటలు పండించవచ్చు. ఈ మొత్తం ప్రక్రియలో రాష్ట్ర వాతావరణం, సాగు భూముల స్వభావం, సాగునీరు అందుబాటు, దానికోసం రైతులు తవ్వుకునే బావులు, బోర్లు, ప్రభుత్వాలు అప్పు తెచ్చి నిర్మించే ఎత్తిపోతల పథకాలు, వాటి నిర్మాణ, నిర్వహణ వ్యయం, వాటి విద్యుత్ అవసరాలకు చెల్లింపులు, ఫలితంగా పెరిగే పంటల ఉత్పత్తి ఖర్చు పరిగణనలోకి తీసుకోవాలి. కేంద్రం ప్రతి సంవత్సరం పంటల మద్దతుధరల విషయంలో అనుసరించే అపసవ్య ధోరణులు, ప్రభుత్వ సంస్థలకు పంటల సేకరణలో ఉన్న పరిమితులు కూడా దృష్టిలో ఉంచుకోవాలి. అమెరికా, యూరప్, చైనా దేశాలు అక్కడి రైతులకు వివిధ పేర్లతో ఇస్తున్న భారీ సబ్సిడీలు, ఫలితంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల ఒడిదుడుకులను కూడా ఇక్కడ పంటల ప్రణాళిక సమయంలో దృష్టిలో ఉంచుకోవాలి. వీటిపై రైతులందరికీ అవగాహన ఉండకపోవచ్చు కానీ ప్రభుత్వానికి తప్పకుండా ఉండాలి. ఈ సందర్భంలో ప్రజాపక్షంగా ఆలోచించి సూచనలు చేసే వ్యవసాయ ఆర్థిక నిపుణుల అభిప్రాయాలూ, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల పొందికపై వ్యవసాయ విశ్వవిద్యాలయాలు చేసే సూచనలూ ప్రభుత్వాలు ఆలకించాలి.



'ప్రగతి భవన్'లో తీసుకునే నిర్ణయాలన్నీ పారదర్శకమైనవి, శాస్త్రీయమైనవి కావని గత 7 సంవత్సరాల పాలన నిరూపించింది. భారత వైద్య పరిశోధనా సంస్థ (%×జవీ=%), ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు 400 గ్రాముల ఆహారధాన్యాలు, 60 గ్రాముల పప్పుధాన్యాలు, 60 గ్రాముల నూనెలు, 25 గ్రాముల సుగంధ ద్రవ్యాలు, 325 గ్రాముల కూరగాయలు, 100 గ్రాముల పండ్లు ఆహారంగా తీసుకోవాలని సిఫార్సు చేసింది. అంటే ఆహార అవసరాల కోసం ఏ గ్రామం, జిల్లా, రాష్ట్రం, దేశం అయినా వీటి ఉత్పత్తికి స్థానికంగా ప్రణాళిక రూపొందించుకోవాలి. అందుకు అనుగుణంగా భూములను కేటాయించుకోవాలి. ఇంకా సాగు భూములు మిగిలితే పశుగ్రాసం కోసం, పరిశ్రమల అవసరాల కోసం, ఇతర ఆహార అవసరాల కోసం సాగు భూముల కేటాయింపు జరగాలి. అప్పటికీ భూములు మిగిలితే అప్పుడు మార్కెట్ ఆధారిత, ముందస్తు ఒప్పంద ఆధారిత పంటల ఉత్పత్తి కోసం కేటాయించుకోవాలి. స్థానికంగానే ఉత్పత్తి, నిల్వ, ప్రాసెసింగ్, పంపిణీ, మార్కెటింగ్ జరిగితే రైతులకు ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయి. వినియోగదారులకు స్థానికంగా నాణ్యమైన ఉత్పత్తులు తక్కువ ధరలకు దొరుకుతాయి. ప్రజలు ఇప్పటిలా, కేవలం తెల్ల వరి బియ్యం మాత్రమే ప్రధాన ఆహారంగా తీసుకోకుండా జొన్నలు, ఇతర చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, వివిధ రకాల నూనెలు, కూరగాయలు, పండ్లు, సుగంధద్రవ్యాలు ఆహారంలోకి తీసుకోవడం వల్ల ప్రజలకు పౌష్టికాహారం అందుతుంది. ఆరోగ్యాలు మెరుగవుతాయి. అన్నిటికీ మించి రైతులకు స్థానికంగానే అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు లాభసాటి ధరలు లభిస్తాయి. పశువులకు కూడా వైవిధ్యమైన పశుగ్రాసం దొరికి ఆరోగ్యకరమైన పాలు, మాంసం, గుడ్ల దిగుబడులు గణనీయంగా పెరుగుతాయి. ఈ మొత్తం వ్యవసాయ, పశు ఆధారిత ఉత్పత్తుల ప్రక్రియలో ఎరువుల ధరలు పెరుగుతూ, పంటల ఉత్పత్తి ఖర్చులు మరింత పెరిగే అవకాశం ఉన్నందున విష రసాయనాలను వదిలేసి సేంద్రీయ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తే ప్రజల ఆరోగ్యాలూ ,పర్యావరణమూ బాగుపడతాయి. రాష్ట్రంలో సాగునీటిపై కూడా ఒత్తిడి తగ్గుతుంది. తద్వారా విద్యుత్ వినియోగం తగ్గుతుంది. ఎందుకంటే వరి, పత్తి, పామాయిల్ లాంటి పంటలకు నీటి అవసరం ఎక్కువ. మిగిలిన పంటలు ప్రధానంగా మెట్ట పంటలు. ఇప్పటి వరకూ వీటిని అశ్రద్ధ చేయడం వల్ల రాష్ట్రం అన్ని విధాలా నష్టపోయింది. కేంద్రం తెచ్చిన మూడు చట్టాల నేపథ్యంలో మార్కెట్ ధరలు రైతులకు అనుకూలంగా ఉండే అవకాశం లేదు. రాష్ట్రంలో రెండు మూడు పంటల విస్తీర్ణాన్నే ప్రోత్సహిస్తే వాటి మార్కెటింగ్ కష్టం అవుతుంది. ప్రభుత్వం కూడా చివరి గింజ వరకూ ఎప్పుడూ కొనే అవకాశం ఉండదు. అందువల్ల ప్రభుత్వం కొన్ని నిర్దిష్ట చర్యలు వెంటనే ప్రారంభించాలి. జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ దృష్టితో కాకుండా తెలంగాణ రాష్ట్ర అవసరాల ప్రాతిపదికన పంటల ప్రణాళిక చేపట్టాలి. రాష్ట్రస్థాయిలో చర్చించడం కాకుండా, రైతులకు అవగాహన కల్పించడం ద్వారా, గ్రామ, మండల స్థాయిలో ఈ ప్రణాళికలు రూపొందాలి. ఈ చర్చలలో స్థానికంగా ఉండే రైతు సహకార సంఘాలను, రైతు ఉత్పత్తిదారుల కంపెనీలను, గ్రామీణ మహిళా సహకార సంఘాలను, పశు పోషకులను, కోళ్ళ పెంపకందారులను భాగస్వాములను చేయాలి. ఈ సహకార సంఘాల ఆధ్వర్యంలోనే ప్రాసెసింగ్ యూనిట్లు, గిడ్డంగుల కోసం నిధులు కేటాయించవచ్చు. కస్టమ్ హైరింగ్ సెంటర్లు నిర్వహించవచ్చు. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల ఆధారంగా పరిశ్రమలు నడుపుతున్న పారిశ్రామికవేత్తలతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో సమావేశాలు జరిపి వాళ్ళ అవసరాలు తెలుసుకోవాలి. ఇతర రాష్ట్రాలను, బడా వ్యాపారసంస్థలను సంప్రదించి, వాళ్ళకు రాష్ట్రం నుంచి అవసరమైన వ్యవసాయ, ఇతర గ్రామీణ ఉత్పత్తుల గురించి చర్చలు జరిపి, కనీస మద్దతుధరల చెల్లింపు ప్రాతిపదికన వారితో ముందస్తు ఒప్పందాలు చేసుకోవాలి. వాటిని కూడా గ్రామ, మండల స్థాయిలో పంటల ఉత్పత్తి ప్రణాళికలలోకి తీసుకురావాలి. పంటల ఉత్పత్తి ఖర్చులు, దిగుబడుల మధ్య వ్యత్యాసం వల్ల, రైతులకు వచ్చే ఆదాయాల మధ్య వ్యత్యాసం తప్పకుండా ఉంటుంది కనుక, వారు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఎకరానికి కనీస ఆదాయం గ్యారంటీ ఇవ్వాలి. అప్పుడే రైతులు భరోసాతో అన్ని పంటలను సాగు చేస్తారు. అడవి జంతువులు, ప్రకృతి వైపరీత్యాల నుంచి రైతులు తట్టుకోవడానికి సమగ్ర బీమా పథకాలను అమలు చేయాలి. రాష్ట్రప్రభుత్వం ఈ వానాకాలం సీజన్‌కు ముందే, పాత తప్పులు పునరావృతం కాకుండా చర్చలు ప్రారంభించి నిర్దిష్ట విధానాలను అమలు చేయాలి.

# అప్రమత్తతే ఆయుధం

- రాష్ట్రంలో విజృంభిస్తున్న కరోనా
- కరోనాతో మరణించిన వారి సంఖ్య 1,797
- 30,494 యాక్టివ్ కేసులు ఉండగా.. హెూం ఐసోలేషన్‌లో 20,215 చికిత్స పొందుతున్నారు

**( దేశంలో కరోనా మహమ్మారి విశ్వరూపం చూపిస్తోంది. గత సంవత్సర కాలంలో ఎన్నడూ లేని ఉద్ధృతితో ప్రాణాంతకంగా పరిణమిస్తోంది. మనదేశంలో కరోనా కేసుల వేగం అమెరికా కంటే అధికంగా ఉంది. అగ్రరాజ్యంలో లక్ష నుంచి 2లక్షల కేసులు పెరగడానికి 34 రోజుల సమయం పడితే భారత్‌లో పదిరోజులే పట్టింది.)**



మంచిర్యల, ఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్రంలో కరోనా కేసులు గణనీయంగా పెరుగుతున్నాయి. శనివారం రాత్రి 8గంటల వరకు 1,21,880 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా... కొత్తగా 3,840 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. తెలంగాణలో కరోనా వ్యాప్తి మొదలైన తర్వాత ఇవే అత్యధిక కేసులు. ఈమేరకు వైద్య ఆరోగ్యశాఖ శుక్రవారం ఉదయం బులిటెన్ విడుదల చేసింది. రాష్ట్రంలో శనివారం కరోనాతో 9 మంది మరణించారు. దీంతో కరోనాతో ఇప్పటి వరకు మరణించిన వారి సంఖ్య 1,797కి చేరింది. కరోనా బారి నుంచి 1198 మంది కోలుకున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు కోలుకున్న వారి సంఖ్య 3,09,594కి చేరింది. ప్రస్తుతం 30,494 యాక్టివ్ కేసులు ఉన్నాయని, వారిలో 20,215 మంది హెూం ఐసోలేషన్‌లో చికిత్స పొందుతున్నారని వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. జీహెచ్ఎంసీ పరిధిలో 505 కేసులు నమోదయ్యాయి.

**జిల్లాలో కొత్తగా 436 కరోనా పాజిటివ్ కేసులు**

మంచిర్యల జిల్లా వ్యాప్తంగా 2,138 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా 436 మందికి పాజిటివ్ గా నిర్ధారణ అయినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఇందులో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 39, బెల్లంపల్లి సిహెచ్సిలో 11, చెన్నూరు సిహెచ్సిలో 13, లక్షెట్‌పేట సిహెచ్సిలో 25, ఆంగ్రాజ్‌పల్లి పిహెచ్సీలో 5, భీమినిలో 4, దండేపల్లిలో 24, హజీపూర్ లో 23, జైపూర్ లో 5, జన్నారంలో 25, కాసిపేటలో 22, కోటపల్లిలో 9, కుందారంలో 4, మందమర్రి పిహెచ్సీలో 17, నస్పూర్ పిహెచ్సీలో 34, నెన్నెలలో 4, తాళ్లగురిజాలలో 3, తాళ్లపేటలో 10, తాండూరులో 3, వేమనపల్లిలో 1, వెంకట్రావ్ పేటలో 10, దీపక్ నగర్ లో 4, పాత మంచిర్యాల యుపిహెచ్సీలో 29, రాజీవ్ నగర్ యూపీహెచ్సీలో 21, శంషీర్ నగర్ యూపీహెచ్సీలో 17, నస్పూర్ సింగరేణి డిస్పెన్సరీలో 38, రామకృష్ణాపూర్ సింగరేణి ఆసుపత్రిలో 23, బెల్లంపల్లి సింగరేణి ఆసుపత్రిలో 8 కరోనా పాజిటివ్ కేసులు నమోద య్యాయి. జిల్లా వ్యాప్తంగా ఒక్క రోజే 400కు పైగా పాజిటివ్ కేసులు నమోదు కావడంతో ప్రజలలో ఆందోళన వ్యక్తం అవుతోంది.

**నాడీ వ్యవస్థపై దాడి:**

ఇన్ని రోజులు కరోనా వస్తే.. జ్వరం, దగ్గు, గొంతు నొప్పి అని ప్రధాన కారణాలే చెప్పేవారు. అవే కాకుండా కొంతమంది కరోనా బాధితుల్లో వేరే లక్షణాలు కూడా కనిపిస్తున్నాయట. తలనొప్పి, వాసన, రుచి చూడలేకపోవడం వంటి లక్షణాలు కనిపిస్తున్నాయట. ఈ నేపథ్యంలో కరోనా కేవలం శ్వాసకోశ వ్యవస్థ మీదే కాకుండా కొంతమంది బాధితుల్లో నాడీ వ్యవస్థపై కూడా ప్రభావం చూపుతుందని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా 4 రకాల నాడీ సమస్యలను గుర్తించారు.

**ఈ 4 లక్షణాలు కనిపిస్తే.. అప్రమత్తం అవ్వండి:**

అన్నాల్స్ ఆఫ్ న్యూరోలజీ అధ్యయనంలో పేర్కొన్న వివరాల ప్రకారం..కరోనా వైరస్ రోగుల్లో ఎక్కువ మందికి నాడీ సంబంధ లక్షణాలు కనిపిస్తున్నాయని స్టడీలో తెలిపారు. తలనొప్పి, మైకం, స్ట్రోక్, అప్రమత్తంగా ఉండలేకపోవడం వంటి నాలుగు లక్షణాలు వారిలో కనిపిస్తున్నాయట. మరికొందరు బాధితుల్లో వాసన, రుచి చూడలేకపోవడం వంటి సమస్యలు కనిపిస్తున్నాయి. ఇది కూడా నాడీ సంబంధ సమస్యేనని స్టడీలో వివరించారు. నార్త్‌వెస్టర్న్ మెడిసిన్.. తమ పరిశోధనలో భాగంగా 19 మంది కరోనా బాధితులను పరీక్షించింది. వీరిలో కరోనాకు సంబంధించిన ప్రధాన లక్షణాల కంటే ముందే.. నాడీ సంబంధిత సమస్యలు తలెత్తినట్లు గుర్తించారు.



## మాస్కులు ధరించని 1200 మందిపై కేసులు నమోదు:ఎస్పీ సింధుశర్మ

జగిత్యాల, ఏప్రిల్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లాలో మస్కులు దరించని వారిపై 12 వందల కేసులు నమోదు చేశామని నిబంధనాలు పాటించని దుకాణాలు హెూటల్స్ షాపింగ్ మాల్స్ పై 62 కేసులు నమోదు చేశామని జిల్లా ఎస్పీ సింధూశర్మ తెలిపారు. కరోనా వ్యాప్తి నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా వ్యాప్తంగా మాస్కులు ధరించని 12 వందల మందిపై విపత్తు నిర్వహణ చట్టం కింద కేసులు నమోదు చేసి ప్రతి ఒక్కరికి వెయ్యి రూపాయలు జరిమాన విధించమని అన్నారు.కరోనా వ్యాప్తి నియంత్రించడం లక్ష్యంగా పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు ప్రజలంత సహకరించాలని ఎస్పీ కోరారు. ప్రతి దుకాణాల యజమానులు వారి షాప్ లకు వచ్చే వారికి మాస్క్ తప్పనిసరిగా ధరించే విధంగా చూడాలని తెలిపారు. ఇంటినుండి బయటకు వెళ్లే ప్రతిఒక్కరు తప్పకుండ మాస్క్ ధరించాలని సూచించారు.

## ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలి:ఎంపీపీ మొండెం లలిత




మధిర,ఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక మధిర రిక్రియేషన్ క్లబ్ నందు శ్రీ సీతా రామ నాట్య మండలి వారు ఏర్పాటు చేసిన తెలుగు నాటక రంగ దినోత్సవ%శీ% నందు పుతుంబాక అధ్యక్షతనజరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మొండెం లలిత పాల్గొని బాణాల స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ శ్రీ బాణాల శంకరాచారిలంకా కొండయ్య చూసానులు తో ఏర్పాటు చేసిన కరోనా ప్రసార బులెటిన్ ఎంపీపీ, రంగిశెట్టి,చితారు నాగేశ్వరావు,కట్టాగాంధీ,గడ్డంసుబ్బారావు,కురిచేటి సుబ్బరాజు,రావూరి శ్రీని వాసరావు,గడ్డం శ్రీనివాసరావు, పుతుంబాక చేతులు మీదగా ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఎంపీపీ మరియు పుతుంభాక మాట్లాడుతూ ప్రతి కళా కారుడు మాస్క్ ధరించి కరోనా జాగ్రత్తలు గురించి ప్రజలను చైతన్య పరచాలని తెలిపారు. అదే విధంగా లాక్ డౌన్ నుండి ఇప్పటివరకు కరోనాబాధితులుకు సహాయం చేస్తూ కరోనాపై బులటెన్ ద్వారా స్వచ్ఛందంగా ప్రచారం చేస్తున్న సివిల్ కాంట్రాక్టర్ శ్రీ బాణాల శంకరాచారిని పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపినారు.ఈ కార్యక్రమంలొ రామభక్త సీతయ్య కళా పరిషత్ సెక్రటరీ %దీఘఎశ్రీఖ%, గడ్డం సుబ్బారావు, కటుకూరి శ్యామరావు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు వివిధ గ్రామాలు నుండి వచ్చిన వృద్ధ కళా కారులు,ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం



పరిగి, ఏప్రిల్ 16 ప్రజా పాలన ప్రతినిధి : ముఖ్య మంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని మోత్కూర్ గ్రామానికి చెందిన సాలె ఊర్మిళ భర్త పురుషోత్తం గత కొన్ని రోజుల క్రితం అస్వస్థతకు గురై దవాఖాన లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి వారి భర్త సాలె పురుషోత్తం కు శుక్రవారం ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి గారి చేతుల మీదుగా 1,25,000/- అక్షరాల ఒక లక్ష 25 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ....ముఖ్య మంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరంగా మారిందని అన్నారు. ఈ పథకం ద్వారా ఎన్నో కుటుంబాలకు అత్యవసర సమయాలలో తోడ్పాటు అందించడం జరిగిందన్నారు. తెరాస ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దోమ వైస్ ఎంపీపీ గుర్మిట్కల్ మల్లేశం, టిఆర్ఎస్ యువ నాయకులు శశిధర్ రెడ్డి , సలీం పాల్గొన్నారు.

## కళాకారుడు కొండయ్యకు పౌర సన్మానం



ఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి: నాటక రంగ దినోత్సవం సందర్బంగా మధిర రిక్రియేషన్ క్లబ్ నందు శ్రీ సీతా రామ నాట్యకళా మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలొ పౌరణిక జానపద కళలతో వివిధ సామాజిక సేవలతోపాటు ప్రధానఎయిడ్స్ పై అవగాహన పరుస్తూ ఆశా బాధితుల కుటుంబముల కు సహాయ సహకారం అందిస్తూ మధిర ఆశామిత్రగా పేరు తెచ్చుకుంటూ ఇటీవల భారత మాజీ ప్రధాని పి వి నర్సింహారావు స్మారక జాతీయ జూరి అవార్డు పొందిన సందర్బంగా కళా సమితి సెక్రటరీ గడ్డం శ్రీనివాసరావు, గడ్డం సుబ్బారావు, పుతుంబాక డాక్టర్ సుబ్బరాజు జంగాల గురువులు పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావుశ్యామారావు కురిచేటి, తదితరులు దుస్సా లవాతో ఘనంగా సన్మానం చేసారు. ఈ సందర్బంగా పెద్ద లు పుతుంబాక శ్రీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ బహు ముఖకళా కారుడి రాణిస్తూ అనేక సామజిక సేవలు చేయటం అభినందనీయం అని కొనియాడారు.

## నర్సరీలను సక్రమంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ పౌసుమి బసు**




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా పాలన : గ్రామాలలో నర్సరీలను నక్రమంగా నిర్వహించాలని, స్మశానవాటికల నిర్మాణపు పనులను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పౌసుమి బసు నర్పంచ్లు, గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం దారూర్ మండలంలోని కేరెల్లి, మున్నూరు సోమారం గ్రామాలను సందర్శించారు. కేరెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతివనంను సందర్శించారు. వనంలో నాటిన మొక్కలు బాగున్నాయని, వేసవిలో వీటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉందన్నారు. అనంతగిరి టూరిజం స్పాట్ కు దెగ్గరగా ఉన్నందున పర్యాటకుల కొసం ఇంకా సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. బెంచీలు, స్టెప్స్ ఏర్పాటు చేసి రంగులు వేయాలని సూచించారు. నర్సరీని పరిశీలించి గజ్జకాయ మొక్కలు కనీసం నర్సరికి వెయ్యి చొప్పున పెంచాలని సూచించారు. ఈ మొక్కలు స్మశానవాటికల ఫెన్సింగ్ కొరకు ఉపయోగపడతాయని తెలిపారు. అన్ని నర్సరీలను ప్రభుత్వ స్థలాలలో ఏర్పాటు చేయాలన్నారు. నర్సరీలలో పనిచేస్తున్న కూలీలకు సంబందించిన రెండు నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని ఆదేశించారు. అనంతరం మున్నూరు సోమారం గ్రామంలోని నర్సరీని, స్మశాన వాటిక నిర్మాణపు పనులను పరిశీలించారు. ఫిబ్రవరి,10 వరకు పూర్తి కావలసిన నిర్మాణపు పనులు ఇప్పటికి పూర్తి కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులను వేగవంతం చేసి వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు. అక్కడే ఉన్న నర్సరీని పరిశీలించి నాటిన విత్తనాలు సరిగా మొలవక పోవడం, సంబంధిత రిజిస్టర్లు నిర్వహించక పవడంపై గ్రామ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కృష్ణన్, ఎంపీడీఓ ఉమాదేవి, ఎంపీవో సైఫుల్లా ఖాన్, సర్పంచ్ నర్సింహా రెడ్డి, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**మున్సిపల్ ఎలక్షన్ లలో యువతకే ప్రాధాన్యత**

**కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి**




సిద్దిపేట(ప్రజాపాలన ప్రతినిధి) :ప్రభుత్వ వ్యతిరేక విధానాలను,ప్రభుత్వం అనుసరిస్తున్న నియంతృత్వ పోకడను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త పై ఉందని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలకు టికెట్ ఇచ్చి వారి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో 43 వార్డుల్లో అభ్యర్థులను గుర్తించి వారికి టికెట్ అందిస్తామని అధికార పార్టీ అభ్యర్థులకు ధీటుగా ప్రచారం కొనసాగిస్తామని చెప్పారు. టికెట్ రాలేదని ఎవరు ఆందోళనకు గురి కావద్దని తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో మున్సిపల్ పాలకవర్గం చేసిన అభివృద్ధి వార్డుల్లో ప్రత్యక్షంగా కనిపిస్తుందని పేరుకుపోయిన డ్రైనేజీలు సిసి రోడ్ల నిర్మాణం ఎలా ఉందో ప్రజలకు తెలుసునన్నారు. ఐదేళ్ల పాలనలో వేలాది కోట్లు దుబారా ఖర్చు చేశారని డివైడర్ లో మినహా చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవి కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. వేలాది కోట్ల రూపాయల ఖర్చు పై మున్సిపల్ చైర్మన్ కైవసం కాగానే అన్ని బట్టబయలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఇమామ్, తాడూరి శ్రీనివాస్ గౌడ్, ప్రభాకర్ వర్మ, దరిపల్లి చంద్రం, గిరి కొండల్రెడ్డి, బొమ్మల యాదగిరి, కరీముద్దీన్ ,లక్ష్మి, గంప మహేందర్ ,గాడి పల్లి శ్రీనివాస్ రెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఆలంపల్లి దేవాదాయ భూమి కౌలు హక్కు తిమ్మని శంకర్

**ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ బి మధు బాబు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా పాలన : శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం అనంతగిరి యొక్క భూమి సర్వే నెం.02 విస్తీర్ణం 2.14 ఆలంపల్లి భూమిని (3) సంవత్సరాలు వ్యవసాయం చేసు కోవడానికి కౌలు హక్కును బహిరంగ వేలం పాట నిర్వహించామని ఎండోమెంట్ ఇన్ స్పెక్టర్ డి.మధుబాబు అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలో గల ఆలంపల్లిలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయానికి చెందిన భూమిని ఉదయం 11.00 గంటలకు ఆలంపల్లి దేస్థానం నందు నిర్వహించారు. ఆలంపల్లి గ్రామానికి చెందిన తిమ్మని బాగయ్య కుమారుడు తిమ్మని శంకర్ ఒక్క సంవత్సరానికి రూ.50,000 ల హెచ్చు పాట పాడి హక్కు దక్కించుకున్నారు. గతంలో ఇట్టి భూమికి రూ.4140 లు మాత్రమే వచ్చేవని వివరించారు. రైతులు అధిక సంఖ్యలో పోటీపడి కౌలు దక్కించుకున్నారు. ఈ వేలం పాటలో 8 మంది రైతులు డిపాజిట్ చెల్లించి పాటలో పాల్గొన్నారు. ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ %ణ%. మధుబాబు పర్యవేక్షణలో గ్రామ పెద్దల సమక్షంలో వేలంపాట నిర్వహించడం జరిగిందని ఆలయ ఫౌండర్ సభ్యులు ఎన్.పద్మనాభం ఆలయ ఈఓ జి.శేఖర్ గౌడ్, జూనియర్ అసిస్టెంట్ శాంతుకుమార్ లు పాల్గొన్నారు.

## మెడికల్ ఏజెన్సీని ప్రారంభించిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి మార్చి 16 ప్రజాపాలన ప్రతినిధి:బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా నెలకొల్పిన రియా మెడికల్ ఏజెన్సీని బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య శుక్రవారంనాడు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన బెల్లంపల్లి శాసనసభ్యులు శ్రీ దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో మెడికల్ షాపులు ఉండడమే చూశాను కానీ మెడికల్ ఏజెన్సీలు ఉండటమనేది గర్వించదగ్గ విషయమని ప్రతి మందు కోసం మంచిర్యాల మీద ఆధారపడాల్సి వస్తుందని ఇకపై అలాంటిది ఉండకూడదని మరిన్ని వైద్య సదుపాయాల కోసమై బెల్లంపల్లి లో అభివృద్ధి చేస్తే అలాంటి వారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సిలివేరు నర్సింగం,మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు,

## కరోనా నిబంధనలు పాటిస్తూ జిల్లాలో బార్లు రెస్టారెంట్లు కొనసాగిస్తున్నాం

**వికారాబాద్ బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఉపాధ్యక్షులు సుభాన్ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజాపాలన : వికారాబాద్ జిల్లాలో బార్ అండ్ రెస్టారెంట్లు కరోనా నిబంధనలు పాటిస్తూ నడిపించడం జరుగుతుందని వికారాబాద్ జిల్లా బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఉపాధ్యక్షుడు సుభాన్ రెడ్డి లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వికారాబాద్ పట్టణంలో మూడు బార్ అండ్ రెస్టారెంట్లు, అనంతగిరి టూరిజం రెస్టారెంట్, తాండూర్ లో ఒక రెస్టారెంట్ లను కొనసాగిస్తున్నామని వివరించారు. కరోన మహమ్మారి నిర్మూలనకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాలను తుచ తప్పకుండా అనుసరిస్తున్నామని చెప్పారు. ప్రతి బార్ అండ్ రెస్టారెంట్ లలో నిత్యం శానిటైజర్, శానిటేషన్ చేయిస్తూ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ కొనసాగించడం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా ఒకే దగ్గర జనసమూహం లేకుండా సోషల్ డిస్టెన్స్ పాటిస్తూ మాస్కులను వినియోగించుకునేలా చేస్తూ కస్టమర్లకు సేవలు అందించడం జరుగుతుందన్నారు. అన్ని బార్లలో రెస్టారెంట్లలో కొవిడ్ -19 నిబంధనలను తప్పకుండా అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# పరీక్షలు రద్దు చేసిన ప్రభుత్వం ఎన్నికలను ఎందుకు రద్దు చేయడం లేదు

- కరోనా నెపంతో విధ్యా వ్యవస్థల నిర్వీర్యం
- ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో అనేక సమస్యలు
- ప్రభుత్వం పై అసంతృప్తి వ్యక్తం చేసిన ట్రస్మా జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు



మంచిర్యాల, ఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి:కరోనా నెపంతో విధ్యా వ్యవస్థ ను రాష్ట్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని , పదవతరగతి పరిక్షలు రద్దు చేసి పాఠశాలలు మూసివేసిన సర్కారు ఎన్నికలను ఎందుకు రద్దు చేసుకోవడం లేదని ట్రస్మా జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం వలన విద్యావ్యవస్థ నిర్వీర్యం అయ్యిందని , దీంతో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు అయన ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు విధ్యను అందించ దానికి అనేక సురక్షిత మైన మార్గాలు ఉన్నాయని , వాటిని అనుసరించకుండా పిల్లకు చదువు ను దూరం చేస్తుంన్నారని అన్నారు. కరోనా కేసులు పెరుగుతున్న తరుణంలో ప్రభుత్వం పదవ తరగతి పరీక్షలను ప్రిన్సివల్ సెక్రెటరీ చిత్రా రామచంద్రన్ పరీక్షలు రద్దు చేసినప్పటికీ ఆబ్జెక్టివ్ క్రైటీరియా ప్రకారం మార్క్స్ అలాట్ చేస్తామని చెబుతూనే ఆ మార్కులతో సంతృప్తి చెందని విద్యార్థులు పరిస్థితి చక్కబడిన తర్వాత మరోమారు పరీక్షలు నిర్వహిస్తామని తెలుపడంఎంటని ప్రశ్నించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఎఫ్-1 మార్కులను శుక్రవారం 1:00 లోపు ఆన్లైన్లో అప్లోడ్ చేయమనడం అటు విద్యార్థులను, ఇటు యాజమాన్యాలను ఆందోళనకు గురి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా కేసులు పెరుగుతున్నందున పదవ తరగతి పరీక్షలు రద్దు చేస్తున్న ప్రభుత్వం ఎలక్షన్లను రద్దు చేయకపోగా కొత్త ఎలక్షన్లకు నోటిఫికేషన్ ఇస్తున్నారని గుర్తు చేశారు. గత పది రోజుల క్రితం ప్రైవేట్ పాఠశాలలో లో పనిచేసే సిబ్బందికి మార్చి 16: 2020 లోపు అటెండెన్స్ రిజిస్టర్ లో ఉన్న ప్రతి సిబ్బందికి పాఠశాలలు పునః ప్రారంభం అయ్యేవరకు 2000/- రూపాయలు ఆర్థిక సహాయము , 25 కిలోల బియ్యం ఇస్తామని ప్రకటించిందని. దీనిలో ఆయాలు, డ్రైవర్లు, క్లీనర్ల ను చేర్చక పోవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వము గైడ్ లైన్స్ లో పేర్కొన్న ప్రకారం సిబ్బందికి రెండు వేల రూపాయల ఆర్థిక సహాయం, 25 కిలోల బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దామెర్ల సిద్దయ్య, కస్తూరి పద్మ చరణ్, పట్టణ అధ్యక్షుడు ఉస్మాన్ పాషా, జిల్లా సంయుక్త కార్యదర్శి ఉదారి చంద్ర మోహన్ గౌడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు గోపతి సత్తయ్య, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి కొమ్ము దుర్గా ప్రసాద్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ విక్రమ్ రావు, పట్టణ ఉపాధ్యక్షులు జుల్ఫీకర్ హైమద్, పట్టణ సంయుక్త కార్యదర్శి సాధిక్ పాషా, పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శులు సాదిక్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో 20 మందికి కరోనా పాజిటివ్

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వలిగొండ,వేములకొండ,వర్కట్ పెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో శుక్రవారం 83 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 20 మందికి పాజిటివ్ నిర్దారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హెూమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు.

## వ్యాక్సిన్ టీకోపై ఎలాంటి అపోహాలను నమ్మొద్దు

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి కరోనా నివారణకు ప్రభుత్వం అందజేస్తున్న వ్యాక్సిన్ టీకాపై ఎలాంటి అపోహలను నమ్మొద్దని డాక్టర్ కిరణ్ కుమార్ అన్నారు.శుక్రవారం మండలంలోని వలిగొండ,లింగరాజుపెల్లి,మల్లేపెల్లి, వెల్వర్తి,నాగారం,గోల్నేపెల్లి,నేమిలేకాల్వ,వర్కట్ పెల్లి,వేములకొండ వివిధ గ్రామాలలో మొబైల్ క్యాంపుల ద్వారా కరోనా నివారణకు వ్యాక్సిన్ పంపిణీ చేశారు.ప్రజలు కరోనా వ్యాక్సిన్ టీకాపై ఎలాంటి అపోహలకు తావివ్వకుండా 45 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పక కరోనా వ్యాక్సిన్ వేయించుకోవాలని వైద్యులు కిరణ్ కుమార్ తెలిపారు.

## పిల్లలకు మధ్యాహ్న భోజన సరకులు అందించాలి

**సిఆర్ పిఎస్ రాష్ట్ర కన్వీనర్ నర్సింలు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా పాలన : గ్రామాలలో ఉన్న పిల్లలందరికీ మధ్యాహ్న భోజన సరుకులను ప్రభుత్వం అందించాలని పిఆర్ పిఎస్ రాష్ట్ర కన్వీనర్ నర్సింహులు డిమాండ్ చేశారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిధిలో గల సిద్దులూరు గ్రామంలో పీఆర్ పీఎస్ సభ్యులు తల్లిదండ్రులతో కలిసి ఎస్సీపిసిఆర్ తెలంగాణ రాష్ట్ర చైర్ పర్సన్ కు పోస్ట్ కార్డులు రాసి పంపించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా మహమ్మారి విజృంభిస్తుండడంతో పాఠశాలలు మూతపడ్డాయి. పాఠశాలలు మూతపడడంతో ఇళ్లల్లో ఉంటున్న పిల్లలు లైంగికంగా శారీరకంగా మానసికంగా గృహహింసలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలు గృహహింస లకు గురి కాకుండా చూడాల్సిన పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ పిఎస్ సభ్యులు ఎస్ఎంసి చైర్మన్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి మునీరుద్దీన్, అంగన్వాడీ టీచర్ కొమరమ్మ, తల్లులు లక్ష్మి, సత్యమ్మ, బాలమణి, గ్రామస్థులు పరమేష్, యాదయ్య, నాగయ్య, ఎంవిఎఫ్ ఆర్గనైజర్స్ ఉమ, అరుణ, ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

## వరిదాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని

**కలెక్టర్ రవికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వినతిపత్రం**



జగిత్యాల, ఏప్రిల్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రవి గుగులోత్ కు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. జిల్లాలో రైతు సోదరులు వేసంగి వరికోతలు మొదలు పెట్టడంతో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు. అనంతరం పలు అంశాలపై ఎమ్మెల్యే చర్చించారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు మార్కెట్ కమిటీ చైర్మన్ కోలుగురి దామోదర్ రావు ప్యాక్స్ ఛైర్మన్స్ పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి కల్లేడ సందీప్ రావు వెల్దుర్తి సర్పంచ్ ప్రవీణ్ నాయకులు జుంబర్తి శంకర్ ఆనంద్ రావు పాల్గొన్నారు.

## భట్టి చొరవతో సిఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు



మధిర, ఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా పాలన ప్రతినిధి మండలంలోని దెందుకురు,సిద్దినేని గూడెం, గ్రామాల లోని పలువురు అనారోగ్యంతో బాధపడుతూ వివిధ హాస్పిటల్స్ నందు చికిత్స పొందిన అనంతరం అక్కడ అయిన ఖర్చు ను తమ కుటుంబ ఆర్దిక పరిస్థితులు దృష్ట్యా సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ. లిమధిర శ్యాసన సభ్యులు మల్లుభట్టి విక్రమార్కులి ద్వారా దరఖాస్తు చేసుకోగా మల్లుభట్టి విక్రమార్క గారి సిఫార్సు మేరకు పలువురికి సీఎం సహాయ నిధి నుండి చెక్కులు మంజూరు అయ్యాయి. కాగా అట్టి చెక్కులను ఈ రోజు మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిశోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చవా వేణులి చేతుల మీదుగా అందించటం జరిగింది, లబ్దిదారులకు వివరాలు....షైక్ హుస్సేన్ దెందుకురు.. 22000, వెంకటేశ్వర్లు సిద్దినేని గూడెం... 18500,లక్ష్మీనారాయణ దెందుకురు....9 000 వారికిఅందించటం జరిగింది..ఈ కార్యక్రమంలో మధిర మండల %ంఎ% సెల్ అధ్యక్షులు దారా బాలరాజు,మండల అధ్యక్షులు కోరంపల్లి చంటి,టౌన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జహంగీర్,కాంగ్రెస్ నాయకులు మైలవరపు చక్రి, మొదలగు వారు పాల్గొన్నారు....

## కళ్యాణలక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



సారంగాపూర్ ఏప్రిల్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): సారంగాపూర్ మండలానికి చెందిన 40 మంది ఆడ పడుచులకు 40 లక్షల 4 వేల 640 రూపాయల విలువగల కళ్యాణలక్ష్మీ చెక్కులను మరియు సీఎం సహాయనిది ద్వారా మంజూరైన మండలానికి చెందిన లబ్ధిదారులకు 1,56,500 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మేడిపల్లి మనోహర్ రెడ్డి తహశీల్దార్ శ్రీలత ఎంపీడీఓ పుల్లయ్య వైస్ ఎంపీపీ సురేందర్ సర్పంచ్ రాజేందర్ రెడ్డి ప్యాక్స్ చైర్మన్ ఏలేటి నరసింహరెడ్డి ఎంపిటీసీలు జోగినపల్లి సుధాకర్ రావు మానాల లక్ష్మి ప్రసన్నమాల రమణ రమణరావు ఢిల్లీ రామారావు బొడ్డుపల్లి రాజన్న శేఖర్ గౌడ్ పంగ విజయ్ వంశీ లక్ష్మారెడ్డి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ తరహాలో ప్రభుత్వ పాఠశాలలు :ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల, ఏప్రిల్ 16 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ పురాతన పాఠశాల ఓల్డ్ హైస్కూల్ కు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సోదరుడు న్యాయవాది సందీప్ కుమార్ ప్రభుత్వ పాఠశాలకు తనస్వంత ఖర్చులతో 50 వేల రూపాయల విలువగల 12 సీసీ కెమెరాలతో పాటు కావాల్సిన సామాగ్రిని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ కు అందజేశారు. ఓల్డ్ హైస్కూల్ లో చదివిన ఎందరో ఉన్నత స్తానాల్లో ఉన్నారని ఇప్పటికే పలువురు దాతలు విద్యార్తిని విద్యార్థుల కోసం డిజిటల్ తరగతులకు కావాల్సిన సామాగ్రిని బాలికలకు సైకిళ్ల ఫర్నిచర్ సమకూరుస్తూ ఆదర్శంగా నిలవటం అభినందనీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు కార్పోరేట్ స్కూళ్లను బీట్ చేసే విదంగా ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరి ఆపి సభ్యులు మంచాల కృష్ణ టీవి సూర్యం సిరిసిల్ల శ్రీనివాస్ చుక్క నవీన్ బోగ ప్రవీణ్ ముత్తురాజు పట్టణ సీఐ జయేష్ రెడ్డి హెచ్ఎం రామానుజం ఉపాధ్యాయులు ఆనందరావ్ దేవయ్య లక్ష్మణ్ అనిత రజిత విద్యాదేవి పద్మ సురెందర్ రవింధర్ రాజేష్ గట్టు సతీష్ ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.

## రెస్క్యూ టీం ఆధ్వర్యంలో డోర్నాల రామకృష్ణకు సన్మానం



మధిర, ఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి: మధిరలో. తెలుగు నాటకరంగ దినోత్సవం సందర్భంగా. శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్ మాటూరు పేట వారిచే సీనియర్ కళాకారులకు మరియు మధిర రెస్క్యూ టీం దోర్నాల రామ కృష్ణ నూ నిస్సి హరిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడైన పుతుంబాక శ్రీ కృష్ణ ప్రసాద్ కళాకారుల కష్టము చాలా విలువైనది ఎంతో కష్టపడి కళానైపుణ్యాన్ని బయటికి తీసుకు రావటం అనేది ఆ కళలను బట్టి ఏర్పడుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శ్రీ పుతుంబా క శ్రీ కృష్ణ ప్రసాద్. కార్యదర్శి గడ్డం శ్రీనివాస రావు . అధ్యక్షులు గడ్డం సుబ్బారావు సత్యనారాయణ, ప్రజా పాలన స్టాఫ్ రిపోర్టర్ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాస్ ఎన్, శాంతయ్య, సుబ్బరాజు, రోశయ్యచౌదరి కృష్ణ, గాబ్రియల్, ఇంద్ర కుమార్ , రాజేశ్వరరావు, రెడ్డి, గురువులు, కటుకురి శ్యామా రావుతదితరులు కళాకారులు పాల్గొన్నారు

## వికారాబాద్ డిపో నుండి రాయచూరుకు బస్ ప్రారంభం

**చేవెళ్ల ఎంపి రంజిత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16 ప్రజా పాలన : ప్రస్తుతం కొత్త బస్సులు అందుబాటులోకి రావడానికి సమయం పట్టనుందని చేవెళ్ళ ఎంపి రంజిత్ రెడ్డి, వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ లు అన్నారు. శుక్రవారం మున్సిపల్ పరిధిలోని బస్ డిపోలో ఎక్స్ ప్రెస్ బస్సును మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్ళపల్లి మంజుల రమేష్, 15వ వార్డు కౌన్సిలర్ చిట్యాల అనంత్ రెడ్డి, డిపో మేనేజర్ దైవాదీనం ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రెండు కొత్త ఎక్స్ ప్రెస్ బస్సులను వేరే డిపో నుండి సమాకూర్చి ప్రయాణీకుల సౌకర్యార్థం ఏర్పాటు చేయనైనదని వివరించారు. ఉదయం 6.00 గంటలకు మరియు సాయంత్రం 6.00 గంటలకు వికారాబాద్ నుండి హైదరాబాద్ బయలుదేరి అక్కడ నుండి రాయచూర్ కు వెళ్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ నుండి రాయచుర్ కు టికెట్ ధర 250 రూపాయలు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ చైర్మన్ విజయ్ కుమార్, ఆర్టీసీ వికారాబాద్ డివిఎం రమేష్, డి పో వెల్ఫేర్ కమిటీ మెంబెర్ పద్మ, జివికె రెడ్డి, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.



## 500 కోట్లతో గల్ఫ్ సంక్షేమ బోర్డ్ ని ఏర్పాటు చెయ్యాలి

**...రాష్ట్ర ఉపాధ్యక్షులు పేరుగు మల్లికార్జున్**



జన్నారం, ఏప్రిల్ 16, ప్రజాపాలన ప్రతినిధి:తెలంగాణ ప్రభుత్వం 500 కోట్లతో గల్ఫ్ సంక్షేమ బోర్డ్ ని ఏర్పాటు చెయ్యలని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడి పెరుగు మల్లికార్జున్ డిమాండ్ చేశారు.మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన కుకటికారు శంకర్ మలేసియా దేశంలో అనారోగ్యంతో బాధపడుతు ఇంటికి వచ్చి చికిత్స పొందుతూనే ఇటీవలికాలంలో మరణించారు. అది తెలిసిన తిమ్మాపూర్ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి కమిటీ సభ్యులు, తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడి పెరుగు మల్లికార్జున్ ఆధ్వర్యంలో శుక్రవారం బాధిత కుటుంబానికి పదివేల రూపాయలు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గల్ఫ్ లో చనిపోయిన కుటుంబాలకు 5 లక్షల ఎక్సగ్రెసియా అందించి బాధిత కుటుంబాలను అదుకోవలన్నారు. ఈ సందర్భంగా రాంపూర్ ఎంపీటీసీ దర్శనాలు వెంకటస్వామి మాట్లాడుతు గల్ఫ్ కార్మికుల కోసం తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి చేస్తున్న సేవలను అభినందించా రు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి గ్రామ కమిటీ గౌరవ అధ్యక్షులు జాడి లచ్చన్న, ప్రధానకార్యదర్శి వేముల నాగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ సింధం శేఖర్, కార్యదర్శిలు దర్శనాలు పెద్ద గంగయ్య, గోవిందుల మల్లేష్, సభ్యులు గుగ్లవత్ రవి నాయక్, గొల్లపెల్లి నరేష్, కుకటికరి రమేష్, సుధాకర్ జాడి వెంకటస్వామి, పెరుగు తిరుపతి , జంపన్న, దీపక్, చరణ్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | కొల్చారం | 9912532909 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| టి. సురేష్‌చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| అన్వర్ బాషా | కుత్బుల్లాపూర్ | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |

# సినిమాస్కోప్

## ఓటీటీ వరల్డ్ లో

## సౌత్ హీరోయిన్స్ సక్సెస్ అయినట్లేనా..?



వెబ్ కంటెంట్ హవా స్టార్ట్ అవడంతో స్టార్ యాక్టర్స్ డైరెక్టర్స్ వెబ్ వరల్డ్ లో అడుగులు వేస్తున్నారు. బాలీవుడ్ లో ఎప్పటి నుంచో స్టార్స్ వెబ్ సిరీస్ లలో నటిస్తున్నప్పటికీ.. సౌత్ ఇండస్ట్రీలో కరోనా లాక్ డౌన్ సమయంలోనే ఈ ట్రెండ్ మొదలైంది. దక్షిణాది నుంచి సమంత అక్కినేని - ప్రియమణి - కాజల్ అగర్వాల్ - తమన్నా భాటియా - శృతి హాసన్ - నిత్యా మీనన్ - పాయల్ రాజ్ పుత్ - ఈషా రెబ్బా - అమలా పాల్ - అషిమా నర్వాల్ వంటి హీరోయిన్లు వెబ్ సిరీస్ లలో నటించారు. స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ 'లైవ్ టెలికాస్ట్' అనే హారర్ వెబ్ సిరీస్ తో ఓటీటీలోకి డెబ్యూ ఇచ్చింది. డైరెక్టర్ వెంకట్ ప్రభు రూపొందించిన ఈ సిరీస్ డిస్నీహాట్ స్టార్ లో విడుదలైంది. అయితే కాజల్ నటించిన మొట్టమొదటి వెబ్ కంటెంట్ ఆడియన్స్ ని మెప్పించలేకపోయింది. మరో అగ్ర కథానాయిక మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా హాట్ స్టార్ కోసం 'నవంబర్ స్టోరీస్'.. ఆహా యాప్ కోసం '11త్ అవర్' అనే ఒరిజినల్ సిరీస్ లలో నటించింది. ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో కార్పొరేట్ డ్రామాగా రూపొందిన '11త్ అవర్' తమన్నాకు మంచి పేరు తెచ్చిపెట్టింది. 'నవంబర్ స్టోరీస్' త్వరలోనే స్ట్రీమింగ్ కానుంది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ప్రియమణి అందరికంటే ముందుగానే ఓటీటీ వరల్డ్ లో అడుగుపెట్టింది. 'ది ఫ్యామిలీ మ్యాన్' అనే వెబ్ సిరీస్ కో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ క్రమంలో పలు హిందీ వెబ్ కంటెంట్ లలో నటించారు. త్వరలో 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' తో రాబోతోంది. బబ్లీ బ్యూటీ నిత్యామీనన్ 'బ్రీథ్' అనే హిందీ వెబ్ సిరీస్ తో వచ్చింది. అభిషేక్ బచ్చన్ తో కలిసి చేసిన ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అయింది. మొదటి సీజన్ స్థాయిలో మెప్పించనప్పటికీ ప్రేక్షకుల నుంచి పర్వాలేదనే ఫీడ్ బ్యాక్ అందుకుంది. ఇదే క్రమంలో శృతి హాసన్ - ఈషా రెబ్బా - అమలా పాల్ 'పిట్టకథలు' అనే ఒరిజినల్ సిరీస్ లో నటించారు. నెట్ ఫ్లిక్స్ లో విడుదలైన ఈ సిరీస్ కు టాలీవుడ్ డైరెక్ట్స్ నాగ్ అశ్విన్ - నందిని రెడ్డి - తరుణ్ భాస్కర్ - సంకల్ప్ రెడ్డి దర్శకత్వం వహించారు. భారీ అంచనాలతో వచ్చిన పిట్టకథలు ఆడియన్స్ ని నిరాశపరిచింది. '%=ఇ% 100' బ్యూటీ పాయల్ రాజ్ పుత్ 'అనగనగా ఓ అతిథి' సిరీస్ తో ఓటీటీలోకి వచ్చింది. ఆహాలో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్.. అదే ఓటీటీలో మరో వెబ్ సిరీస్ చేసే అవకాశం కల్పించింది. అక్కినేని సమంత 'ది ఫ్యామిలీ మ్యాన్-2' వెబ్ సిరీస్ ద్వారా వెబ్ వరల్డ్ లో అడుగుపెడుతోంది. ఇది సక్సెస్ ఫుల్ వెబ్ సిరీస్ 'ది ఫ్యామిలీ మ్యాన్' కు కొనసాగింపుగా వస్తోంది. ఈ సిరీస్ ను రాజ్ నిడిమోరు - కృష్ణ డీకే రూపొందిస్తున్నారు. ఇందులో సమంత టెర్రరిస్ట్ పాత్రలో నటిస్తోంది. ఫిబ్రవరిలో విడుదల కావాల్సిన ఈ సిరీస్ వాయిదా పడింది. అయితే త్వరలోనే అమెజాన్ ప్రైమ్ వీడియోలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మరి సమంత ఓటీటీ కంటెంట్ తో ఆడియన్స్ ని ఏ మేరకు ఆకట్టుకుంటదో చూడాలి.

## పోలీస్ పాత్రలపై మక్కువ చూపిస్తున్న పవర్ స్టార్..!

'వకీల్ సాబ్' తో గ్రాండ్ రీఎంట్రీ ఇచ్చిన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. ఐదు సినిమాలు లైన్ లో పెట్టాడు. అందుకు పవర్ ఫుల్ డైరెక్టర్ హరీష్ శంకర్ తో చేయబోయే 'ఛ%ుూఖాఖ%28' ప్రాజెక్ట్ ఒకటి. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని - రవి శంకర్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మించనున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఈ సినిమాకి మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సంబంధించి ఓ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే పవన్ ఈ చిత్రంలో తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేయబోతున్నారట. అంతేకాదు ఇందులో ఒకటి పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్ర అని అంటున్నారు. పవన్ కళ్యాణ్ ఇంతకముందు హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన బ్లాక్ బస్టర్ మూవీ 'గబ్బర్ సింగ్' లో పోలీస్ ఆఫీసర్ గా కనిపించాడు. అలానే డైరెక్టర్ ఎస్.జె. సూర్యతో కలిసి చేసిన 'కొమరం పులి' సినిమాలో స్పెషల్ పోలీసాఫీసర్ గా నటించాడు. ఇక బాబీ దర్శకత్వంలో పవన్ స్టోరీ అందించిన 'సర్దార్ గబ్బర్ సింగ్' లో కూడా ఆయనది పోలీస్ పాత్ర అనే విషయం తెలిసిందే. అలానే 'గుడుంబా శంకర్' సినిమాలో ఓ సీన్ లో ఖాకీ డ్రెస్ వేసుకొని అలరించాడు. ఈ క్రమంలో ప్రస్తుతం నటిస్తున్న 'అయ్యప్పనమ్ కోషియం' తెలుగు రీమేక్ లో కూడా పవన్ నిజాయితీ గల పోలీస్ ఆఫీసర్ గా కనిపించనున్నాడు.




అయితే ఇప్పుడు '%ుూఖాఖ%28' సినిమాలో కూడా ఖాకీ డ్రెస్ వేసుకోబోతున్నాడని టాక్ వినిపిస్తోంది. ఇందులో నిజమెంతో తెలియాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే.

## చేతినిండా సినిమాలున్నా హిట్స్ లేని యువహీరో..!



టాలీవుడ్ యువహీరో రాజ్ తరుణ్.. కొన్నేళ్లుగా కెరీర్ పరంగా ఇబ్బందులు పడుతున్నాడు. ప్రస్తుతం ఖచ్చితంగా హిట్ కావాల్సిందే అనే పరిస్థితిలో ఉన్నాడు ఈ హీరో. ఇటీవలే 'పవర్ ప్లే' అనే థ్రిల్లర్ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. కానీ పవర్ ప్లే కూడా హిట్ అవ్వకుండా హ్యాండ్ ఇవ్వడంతో సైలెంట్ అయిపోయాడు. దాదాపు 6 సంవత్సరాలుగా రాజ్ తరుణ్ ఓ సాలిడ్ హిట్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్నాడు. ఉయ్యాలా జంపాల సినిమా చూపిస్తా మావ కుమారి 21ఎఫ్ సినిమాల తర్వాత ఒక సూపర్ హిట్ కూడా రాజ్ ఖాతాలో పడలేదు. ఇన్నేళ్లలో చాలా సినిమాలే చేసాడు కానీ చేసినవన్నీ బెడిసి కొట్టడంతో వెరైటీ జానర్స్ ట్రై చేస్తున్నాడు. ఈ హీరోను లవ్ కామెడీ జానర్స్ లో చూసి జనాలకు బోర్ కొట్టేసింది. ప్రస్తుతం కొత్తరకం సినిమాలనే ప్రేక్షకులు ఇష్టపడుతున్నారు. అందుకే రూట్ మార్చి థ్రిల్లర్ మూవీ చేసాడు. కెరీర్ ప్రారంభంలో అవకాశాలు వస్తున్నాయి కదా అని కథల విషయంలో అజాగ్రత్తగా సినిమాలు చేసుకుంటూ పోయాడు. అనుకోని రేంజిలో ఫ్లాప్ లతో వెనకబడి పోయాడు. ఇప్పుడు మళ్లీ హిట్టు కోసం నానాతంటాలు పడుతున్నాడు. ఇదిలా ఉండగా.. సినిమాలు హిట్ కాకపోయినా రాజ్ చేతిలో అవకాశాలు మాత్రం బాగానే ఉన్నాయి. ఇటీవలే ఆ సినిమాల విషయాలు బయటపెట్టాడు. డైరెక్టర్ శ్రీనివాస్ గవిరెడ్డితో రెండో సినిమా ఇప్పటికే పూర్తి కావచ్చిందట. అలాగే డైరెక్టర్ విరించి వర్మతో మరో సినిమా 60 శాతం పూర్తయిందని చెప్పాడు. అలాగే వీరంకి శాంటో అనే నూతన దర్శకుడితో ఓ సినిమా పూర్తి కావచ్చిందని చెప్పాడు. వీటన్నింటితో పాటు విజయ్ కుమార్ కొండాతో హ్యాట్రిక్ సినిమా చేయనున్నట్లు ప్రకటించాడు. సురేష్ ప్రొడక్షన్స్ లో ఆ సినిమా రానుందని చెప్పుకొచ్చాడు హీరో. మరి ఈ సినిమాలతో అయినా రాజ్ తరుణ్ ఫామ్ లోకి వస్తాడేమో చూడాలి.

## స్పెషల్ షూట్ తో మైండ్ బ్లాక్ చేసిన అనసూయ



బుల్లితెర యాంకర్ గా పెద్ద తెర నటిగా అనసూయ స్పీడ్ గురించి చెప్పాల్సిన పనే లేదు. నేటితరంలో గ్లామరస్ యాంకర్ గా పేరు తెచ్చుకున్న అనసూయ టాలీవుడ్ లో ఇప్పటికిప్పుడు డజను క్రేజీ సినిమాల్లో నటిస్తున్నారు. అటు తమిళంలోనూ సేతుపతి లాంటి క్రేజు ఉన్న హీరో సినిమాలో నటిస్తున్నారు. మరోవైపు సోషల్ మీడియా వేదికగా అనసూయ స్పీడ్ గురించి తెలిసిందే. నిరంతరం ఇన్ స్టా వేదికగా లేటెస్ట్ ఫోటోషూట్లను అనసూయ షేర్ చేస్తున్నారు. ట్రెడిషనల్ లుక్.. మోడ్రన్ ఔట్ ఫిట్ లో అనసూయ ఫోటోషూట్లు యువతరంలో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా మరో స్పెషల్ ఫోటోషూట్ తో అనసూయ మైండ్ బ్లాక్ చేశారు. కాఫీ కలర్ స్కర్ట్ కాంబినేషన్ పింక్ మిశ్రమ రంగు టాప్ తో అనసూయ చాలా స్పెషల్ గా కనిపిస్తున్నారు. ఆ నెక్ లైన్ లో పూసల దండలు స్పెషల్ పెండెంట్ లాకెట్లు.. అంతే ఆకర్షణీయంగా ఉన్నాయి. అనసూయ ఎడమ చేతి మణికట్టుపై ఆ పచ్చబొట్టు అంతే ప్రత్యేక ఆకర్షణగా మారింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలంలో సునామీ సృష్టిస్తోంది. రంగమార్తాండ-థ్యాంక్యూ బ్రదర్ -వేదాంతం రాఘవయ్య-ఖిలాడీ చిత్రాల్లో అనసూయ నటిస్తున్నారు. పవన్- క్రిష్ సినిమాలోనూ ఓ కీలక పాత్రను అనసూయ పోషిస్తున్నారు.

## హాయ్ గర్మీ కో బాయ్ గర్మీ! గోవా ట్రిప్ లో జాన్వీ చిలౌట్!!



జీవితంలో ప్రతి క్షణాన్ని ఆస్వాధించాలి. కష్టనష్టాల్లో ఎదురీదాలి. అప్పుడే జీవితానికి సాంత్వన. మామ్ శ్రీదేవి మరణానంతరం జాన్వీ కపూర్ కంబ్యాక్ అయిన తీరుకు అభిమానులు ఫిదా అయిపోతున్నారు. తన తల్లి తాను నటించిన తొలి చిత్రం చూడకుండానే ఇహలోకం నుంచి అంతర్ధానం అయ్యారు. ఆ వేదన జాన్వీలో ఎప్పటికీ అలానే ఉంది. కానీ అన్నిటినీ అధిగమించి ప్రతి సందర్భాన్ని ఎలా సంతోషంగా గడపాలో జాన్వీ స్ఫూర్తివంతమైన జర్నీ చెబుతోంది. సోషల్ మీడియాల్లో నిరంతరం ఫోటోషూట్లను షేర్ చేసే జాన్వీ ఈ వేసవిపైనా తనదైన శైలిలో ఫన్నీగా సెటైరికల్ గా స్పందిస్తున్నారు. తాజాగా గోవా నుంచి ఓ స్పెషల్ ఫోటోని షేర్ చేసి దానికి హాయ్ గర్మీ కో బాయ్ గర్మీ! అంటూ వ్యాఖ్యను ట్యాగ్ చేశారు. దానికి ఒక వైపు కుక్క ఈమోజీ.. మరోవైపు స్నోమాన్ ఈమోజీని షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫోటో అభిమానుల్లో వైరల్ గా మారింది. ఇక జాన్వీ ఇటీవలే మాల్దీవుల విహారాన్ని ముగించి ముంబైకి చేరుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈసారి గోవా ట్రిప్ ప్లాన్ చేశారట. కానీ ముంబై నగరంలో జనతా కర్ఫ్యూ అమల్లోకి రావడంతో కొంత ఇబ్బంది పడిందట. కోవిడ్ కేసులు పెరగడం వల్ల మహారాష్ట్ర ప్రభుత్వం నగరంలో షూటింగులు నిలిపివేసి 15 రోజుల పాటు జనతా కర్ఫ్యూ విధించింది. ప్రస్తుతం గోవాలో ఉన్న జాన్వి తన సోషల్ మీడియాలో ఆసక్తికరమైన పోస్ట్ ల్ని షేర్ చేస్తున్నారు. తన రోజువారీ కార్యకలాపాల గురించి తన అభిమానులకు అప్ డేట్స్ ను పోస్ట్ చేస్తూనే ఉన్నారు. ప్రస్తుతం వేసవి తాపాన్ని తాను ఎలా ఎదుర్కొంటోందో జాన్వీ వివరిస్తున్నారు. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ఇటీవల నెట్ ఫ్లిక్స్ ఘోస్ట్ స్టోరీస్ లో జాన్వీ నటించిన సంగతి తెలిసిందే. తదుపరి దోస్తానా 2 రిలీజ్ కి రావాల్సి ఉండగా.. గుడ్ లక్ జెర్రీ సెట్స్ పై ఉంది.

## దరువేసిన సోనూ సూద్.. చిందేస్తున్న ఫ్యాన్స్!



సోనూ సూద్ ఇప్పుడు కేవలం నటుడు కాదు.. అంతకు మించిన మానవతా వాది. ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచే కరుణామూర్తి. కొవిడ్ తొలి దశలో మొదలు పెట్టిన ఆయన సేవా కార్యక్రమాలు.. ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయి. కరోనా బాధితులకు మాత్రమే కాకుండా.. ఇతరత్రా కష్టాల్లో ఉన్నవారిని కూడా ఆదుకున్నారు.. ఇంకా చేయూతనిస్తూనే ఉన్నారు. అయితే.. తనలోని మనసున్న మనిషిని ప్రపంచానికి పరిచయం చేసిన సోనూ.. ఇప్పుడు తనలోని విభిన్న కళలను కూడా చూపిస్తున్నాడు. ఆ మధ్య షూటింగ్ గ్యాప్ లో దోశలు వేసి తనలో నలభీముడు ఉన్నాడని చెప్పిన రియల్ హీరో.. ఇప్పుడు ఆయనలోని బ్యాండ్ వాలాను బయటకు తెచ్చారు. లేటెస్ట్ గా ఓ వీడియోను షేర్ చేశారు సోనూ. అందులో సంప్రదాయ డోలును వాయిస్తూ కనిపించారు. పెళ్లిళ్లలో ఉపయోగించే భజంత్రీలకు చెందిన డోలును అద్భుతంగా వాయిస్తూ.. టాలెంట్ నిరూపించుకున్నారు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మనసు మాత్రమే కాదు.. టాలెంట్ కూడా విశాలమైనదని కామెంట్స్ చేస్తున్నారు ఫ్యాన్స్. సోనూ నువ్వు కేక.. అంటూ ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989